మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

ఆదివారం 22 డిసెంబరు 2024 పేజీలు 8

# ప్రజలతో కలిసి మెలిసి ఉండాలి

- ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలి
- పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాలలో విసిబుల్ పోలీసింగ్‌ను మరింత పెంచాలి
- అలంపూర్ పోలీస్ స్టేషన్ను తనిఖీ చేసిన డి.ఎస్.పి కె.సత్యనారాయణ




**ఆలంపూర్ మేజర్‌న్యూస్:** గ్రామాలలో విజిబుల్ పోలింగ్‌ను పెంచీ మరింత నిఘా ఉంచాలని పోలీస్ అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. వార్షిక తనీఖీల్లో భాగంగా శనివారం అలంపూర్ పోలీస్ స్టేషన్ను డి.ఎస్.పి తనీఖీ చేసారు. అందులో భాగంగా జిల్లా ఎస్పీ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది వ నితీరంను, రికార్డ్స్ పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని డి.ఎస్.పి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను, రోడ్డు ప్రమాదాల నివారణకు, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు డి.ఎస్.పి ఎస్సైను అడిగి తెలుసుకున్నారు. మరియు స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను , స్టేషన్ పరిసరాలను, మెన్ బ్యారక్ ను పరిశీలించి పలు సూచనలు చేశారు. సైబర్ నేరాలకు సంబంధించిన వివరాలు పరిశీలించి ఫ్రిజ్ అయిన అమౌంట్ ను కోర్టు అనుమతీ ద్వారా బ్యాంకర్లతో మాట్లాడి బాధితులకు అందజేయాలని సూచించారు. స్టేషన్ సిబ్బంది తో డి.ఎస్.పి మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ కు వచ్చే వారితో అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలన్నారు . నేరాల కట్టడి కొసం అధికారులు మరింత శ్రమించడంతో పాటు, నేరం జరిగిన వెంటనే స్టేషన్ అధికారులు వేగంగా స్పందించాలని చట్టాలను అతిక్రమించి చర్యలకు పాల్పడే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్స్టే షన్ పరిధిలో జరిగే ప్రతి విషయం ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, ముందస్తూ సమాచార సేకరణ అవరమని, బ్లూ క్లోట్స్ సిబ్బంది డయాల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించి వారు సంఘటన స్థలంకి త్వరగా చేరుకోవాలని సూచించారు. గ్రామాలలో బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బంది విసబుల్ పోలిసింగ్ ను మరింత పెంచాలని సూచించారు వీ పి ఓ లతో తమకు కేటాయించిన గ్రామం లో పూర్తి నిఘా ఉంచాలని, గ్రామాలలో రౌడి షీటర్లు , సస్పెక్ట్ లను తరచు తనిఖీలు చేస్తూ ఉండాలనీ, గ్రామం లొకి ఎవరైన కొత్తవారు వస్తున్నారా, ఏ పనీ పై వస్తున్నారు, ఏమైన నేరాలు జరిగేందుకు అవకాశం ఉందా వంటి విషయాలు ముందస్తుగా తెలుసుకోవాలన్నారు. ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని, గంజాయి,మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని, సరి హద్దు గ్రామాలలో పిడిఎస్ ఇసుక, ఇతర అక్రమ రవాణ పై నిఘా ఉంచి పట్టకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణ లో మొక్కను నాటి స్టేషన్ ఆవరణ లో పర్యావరణాన్ని సంరక్షించాలని ఆదేశించారు. అదే సమయంలో పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదు తో డి.ఎస్.పి ,స్వయంగా పిటిషన్ ను స్వీకరించి కేసును త్వరగ చెదించడం గురించి ఎస్సై కు తగు సూచనలు చెయ్యడం జరిగింది.

# పాలమూరును అగ్రస్థానంలో నిలబెట్టాలి

## - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి





**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మహిళా స్వయం సహాయక సంఘాలు వినూత్న ఆలోచనలతో వైవిధ్య కార్యక్రమాలు చేపట్టి మహబూబ్ నగర్ జిల్లా ను అగ్ర స్థానం లో నిలుపాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో గ్రామ సంఘాలు,మండల మహిళా సమాఖ్య లకు నూతన బైలాస్ గురించి డి.పి.ఎం.లు, ఏ.పి.ఎం.లు,సి.సి.లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా స్వయం సహాయక సంఘాల కు బ్యాంక్ లింకేజి కింద ఆర్థిక స్వావలంబన కు రుణం మంజూరు లక్ష్యం జనవరి 15 నాటికి పూర్తి చేయాలని అన్నారు. బ్యాంక్ లింకేజి కింద ఆర్థిక సహాయం అందించడం లో జిల్లా వెనుకబడి ఉందని,381 కోట్ల రూ.లకు గాను 280 కోట్ల రుణం అంద చేసినట్లు,జనవరి 15 నాటికి లక్ష్యం పూర్తి చేయాలని అన్నారు. కమ్యూనిటీ పెట్టుబడి నిధి,స్త్రీ నిధి రుణ రికవరీ మెరుగు పరచాలని అన్నారు. మహిళా శక్తి కార్యక్రమం కింద ప్రభుత్వం మహిళల కోసం వివిధ కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. మహిళా శక్తి కార్యక్రమం కింద ఆయా మండలం లలో చేపట్టిన కార్యక్రమాలు సమీక్షించారు.సవరించిన మార్గదర్శకాల మేరకు స్త్రీ నిది ద్వారా పాలిచ్చే గేదెలు యూనిట్ లు పూర్తి చేయాలని అన్నారు. మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజి రుణం కు ఎం.సి.పి.లు బ్యాంక్ లకు సకాలం లో అందించాలని అన్నారు. డి.అర్.డి. ఓ నర్సింహులు మాట్లాడుతూ అజీనికా డిజిటల్ డేటా ను అప్లోడ్ చేయాలని అన్నారు. బైలాస్ పై గ్రామ సంఘాలు,మండల సమాఖ్య లు మహిళా సంఘాల సభ్యులు అవగాహన కలిగించాలని అన్నారు.ఇంకా స్వయం సహాయక సంఘాల లో సభ్యులుగా చేరని మహిళల్ని చేర్పించాలని అన్నారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, పి.డి.జోజప్ప తదితరులు పాల్గొన్నారు.

# గుర్లపల్లిలో అగ్నిప్రమాదం





- షార్ట్ సర్క్యూట్‌తో రెండు గుడిసెలు దగ్ధం
- రూ.5 లక్షల పై చిలుకు దగదు, ఐదు తులాల బంగారం 100 తులాల వెండి నిత్యవసర సరుకులు సిలిండర్ బట్టలన్నీ బూడిద
- బోరుమంటున్న బాధితులు

**మక్తల్ మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని గుర్లపల్లి గ్రామంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ అగ్ని ప్రమాదంలో రెండు గుడిసెలు పూర్తిగా దగ్ధం కావడంతో అందులో ఉన్న రూ. 5 లక్షలకు పైగా నగదు, ఐదు తులాల బంగారం, వంద తులాలకు పైగా వెండి వస్తువులు సహా సిలిండర్లు నిత్యవసర సరుకులు బట్టలు పూర్తిగా ఖాళీ బూడిదైన సంఘటన శనివారం చోటుచేసుకుంది. గుర్లపల్లి గ్రామానికి చెందిన అన్నదమ్ములు నందిగొండ సందప్ప, నందిగొండ మొగులప్ప కుటుంబ సభ్యులతో కలిసి శనివారం ఉదయం మక్తల్ పట్టణంలోని శ్రీ పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా దేవుడికి దాసంగం పెట్టేందుకు కుటుంబమంతా కలిసి మక్తల్ వచ్చారు. గుడిసెలపై వెళ్లిన విద్యుత్ తీగలు గాలికి తగిలి షార్ట్ సర్క్యూట్ వల్ల నిప్పురవ్వలు గుడిసెలపై పడడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. క్షణాల్లో మంటలు వ్యాపించడంతో పక్కనే ఉన్న వ్యక్తులు చూసి బాధితులకు సమాచారం ఇవ్వడంతో పాటు పోలీసు ఫైర్ స్టేషన్ కు సమాచారం అందడంతో పోలీసులు, ఫైర్ సిబ్బంది వెళ్లి మంటలను ఆర్పే లోగా రెండు గుడిసెలు పూర్తిగా దగ్ధమై ఇంట్లో ఉన్న బంగారం, వెండి ,నగదు, నిత్యవసర సరుకులు సహా వస్తువులన్నీ పూర్తి గా కాలి బూడిద అయ్యాయి. పంటలు పక్క గుడిసెలకు వ్యాపించకుండా ఫైర్ స్టేషన్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు .దేవుడిని చేసేందుకు వచ్చిన అన్నదమ్ములు కుటుంబ సభ్యులతో తిరిగి గ్రామానికి వెళ్లే లోగా రెండు గుడిసెలు పూర్తిగా కాలిపోయి ఇంట్లోనే వస్తువులు బంగారం నగదు అన్ని బూడిద కావడంతో కుటుంబ సభ్యులు బోరున విలపించారు. వారి రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి. గొర్రెలు అమ్మగా వచ్చిన నగదు తో పాటు బంగారం వెండి వస్తువులన్నీ కాలిపోవడంతో కట్టుబట్టలతో మిగిలిపోయిన పరిస్థితి ఏర్పడింది .నందిగొండ సందప్ప గుడిసెలో రూ.2:60 లక్షల నగదు, నాలుగున్నర తులాల బంగారం, 12 తులాల వెండి వస్తువులు ఖాళీ బూడిద అయ్యాయి. సోదరుడు నందిగొండ మొగులప్ప ఇంట్లో రూ.2:10 లక్షల నగదు మూడు తులాల బంగారం, 110 తులాల వెండి వస్తువులు తోపాటు నిత్యవసర సరుకులు ఇతర వస్తువులన్నీ పూర్తిగా ఖాళీ బూడిద అయ్యాయి .ఇంటిపై ఉన్న కరెంటు వైర్లు గాలికి తగిలి నిప్పురవ్వలు ఎగిరి పడటం వల్లే ఈ అగ్నిపర్వతం జరిగినట్లు స్థానికులు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ సంఘటన విషయం తెలిసిన వెంబడే ఎస్ఐ 2 ఆచారి పోలీసు సిబ్బంది,ఆర్ఐ భూపాల్ రెడ్డి కుమార్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. అదేవిధంగా మాజీ జెడ్పీటిసి జి. లక్ష్మారెడ్డి సంఘటన స్థలానికి వెళ్లి బాధితులను పరామర్శించారు .కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



### ఉన్నదంతా ఖాళీ బూడిదయింది ప్రభుత్వమే ఆదుకోవాలి..

ఇంట్లో ఉన్న నగదు బంగారం వెండి ఇతర వస్తువులు బట్టలు పూర్తిగా కాలిపోయి బూడిద అయ్యాయని తమను ప్రభుత్వమే ఆదుకోవాలని బాధితుడు నందిగొండ సందప్ప ప్రభుత్వాన్ని కోరారు .సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలామని తమను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నాడు.



### ఏం తినాలి ఎలా బ్రతకాలి...

ఉన్నదంతా ఖాళీ బూడిదవడంతో ఏం తిని ఎలా బ్రతకాల్లో అర్థం కావడం లేదని మరో బాధితుడు నందిగొండ మొగులప్ప ఆందోళన వ్యక్తం చేస్తున్నారు .గొర్రెలు అమ్మగా వచ్చిన నగదు తో పాటు బంగారం వెండి నిత్యవసర వస్తువులు బట్టలు పిల్లల చదువుకున్న సర్టిఫికెట్లు కూడా పూర్తిగా కాలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కట్టుబట్టలతో మిగిలిన తమను ప్రభుత్వమే ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.

## జాతీయస్థాయి సౌత్ జోన్ యోగ ఆచారి పోటీలకు పాలమూరు విశ్వవిద్యాలయం జట్ల ప్రయాణం..



**మహబూబ్ నగర్ స్పోర్ట్స్ మేజర్ న్యూస్:** ఈనెల 24 నుండి 27వ తేదీ వరకు కైట్ యూనివర్సిటీ భువనేశ్వర్ లో జరిగే ఆల్ ఇండియా సౌత్ జోన్ జాతీయ స్థాయి యోగా ఆచారి కుచ్చుల మహిళల చానల్స్ పోటీలలో పాల్గొన్నందుకు శనివారం పాలమూరు విశ్వవిద్యాలయ పురుషుల మహిళల జట్లు బయలుదేరారు. ఈ సందర్భంగా పాలమూరు విశ్వవిద్యాలయ వైస్సార్ ప్రొఫెసర్ జి.ఎన్ శ్రీనివాస్ క్రీడాకారులను క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు ప్రతిభ కనబరిచి జాతీయ పోటీలలో విజేతలుగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలమూరు విశ్వవిద్యాలయ వ్యాయామ ఉపాధ్యాయులు డా. వై శ్రీనివాసులు, జట్ల కోచ్ మేనేజర్లు క్రీడాకారులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాకు రానున్న ఆశ వర్కర్ల రాష్ట్ర జాత -పట్టణంలో ర్యాలీ -మున్సిపల్ టౌన్ హాల్లోసభ

**పాలమూరు మేజర్ న్యూస్:** తెలంగాణ హెల్త్ కమ్యూనిటీ వర్కర్స్ యూనియన్ ఆశ రాష్ట్ర జాత రాష్ట్రంలోని 33 జిల్లాలు తిరుగుతూ నేడు జిల్లా కేంద్రానికి చేరుకుంటుందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. కురుమూర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబ్నగర్ పట్టణానికి ఉదయం 11 గంటలకు జాతా చేరుకుంటుందని, అశోక్ టాకీస్ చౌరస్తా నుండి గడియారం చౌరస్తా మీదుగా ర్యాలీ మున్సిపల్ టౌన్ హాల్ ప్రాంగణంలో సభ దగ్గరికి చేరుకుంటుందని తెలిపారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జయలక్ష్మి ఆధ్వర్యంలో జాతా 33 జిల్లాల్లో కొనసాగుతుందని, టౌన్ హాల్ ప్రాంగణంలో జరిగే సభకు ముఖ్యఅతిథిగా వ్యవసాయ కార్మిక సంఘం ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి బి వెంకట్ పాల్గొని ప్రసంగించనున్నారని తెలిపారు. ఆశా వర్కర్లకు ఫిక్స్ డ్ వేతనం 18000 వేలు ఇవ్వాలని ,రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని,సంబంధం లేని పనులు చెప్పరాదని, అధికారుల వేధింపులు ఆపాలని. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్లతో జాత కొనసాగుతుందని తెలిపారు. జిల్లాలోని ఆ శా వర్కర్లంతా ఉదయం 11 గంటలకు టౌన్ హాల్ కు చేరుకోవాలని ఆయన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## బాలల సంరక్షణ కేంద్రాన్ని సందర్శించిన పీయూ విద్యార్థులు



**మహబూబ్ నగర్ పీయూ మేజర్ న్యూస్ :** శనివారం పాలమూరు విశ్వ విద్యాలలయం ఎం ఎస్ డాబ్లు మొదటి సంవత్సరం విద్యార్థులు కోర్సు లో భాగంగా డి డబ్ల్యు ఓ జరీనా బేగం సహకారంతో ఐ సి పి ఎస్, సిడబ్ల్యుసి బాలల రక్షణ కేంద్రంని మహబూబ్నగర్ నందు సందర్శించారు . నాయుమ్ సి డబ్ల్యూ సి చైర్మన్ మాట్లాడుతూ.సి డబ్లు సి అవసరమైన పిల్లల కు కౌన్సెలింగ్ ను, విద్య మరియు ఆరోగ్య సంరక్షణ వంటి సహాయ సేవలను అందించడం,అనాథ , వదిలేయబడిన, లేదా నిర్లక్ష్యం చేయబడిన పిల్లలు కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తుంది అన్నారు . పిల్లల పై అత్యాచారం , నిర్లక్ష్యం,దోపిడీ కేసుల పై విచాలరణ నిర్వహిస్తుంది అని పేర్కొన్నారు. బాలల హక్కులను సంరక్షించడములో వారి ఉత్తమ ప్రయోజనాలను తెలియ చేశారు. టి రాములు వారి సక్సెస్ స్టోరీ లను విద్యార్థుల తో పంచుకున్నారు.ఈ కార్యక్రమం డాక్టర్ బండి పర్వతాలు హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ సోషల్ వర్క్ పాలమూరు యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నర్మదా డి సి పి ఓ, విజయ్ కుమార్ సి డబ్ల్యూ సి మెంబర్, రాములు ఇనిస్ట్యూషనల్ కోఆర్డినేటర్ మరియు సోషల్ వర్క్ మొదటి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గణితం నాగరికతకు అద్దం లాంటిది



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణిత దినోత్సవాన్ని ఒకరోజు ముందుగా శనివారం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా కళాశాలలోని గణిత అధ్యాపకులను శాలువ,మెమెంటోతో ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ,గణితం నాగరికతకు అద్దం లాంటిదని భారతదేశం యొక్క ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటిన గొప్ప గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ అని తెలిపారు. గణితం అన్ని శాస్త్రాలకు అమ్మ వంటిదని అందుకే గణితాన్ని సైన్సులకు మహారాణిగా పిలుస్తారని, గణితం లేకుండా ఈ సమాజం ఒక్క అడుగైన ముందుకు వేయలేదని, అన్ని సమస్యలకు పరిష్కారం కనుక్కోవడానికి, శాస్త్ర సాంకేతిక పరిశోధనలకు ఉపకరిస్తూ ముందుకు వెళ్లడానికి గణితం ఎంతో తోడ్పాటు అందిస్తుందని , శ్రీనివాస రామానుజన్ స్ఫూర్తిని ఆధునిక భారతీయ విద్యార్థులు పరిశోధకులు పుణికిపుచ్చుకోవాలని సూచించారు .ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ జ్యోతి నందన్ రెడ్డి, యాజమాన్య సభ్యులు రాఘవేంద్రరావు ,సతీష్ రెడ్డి ,అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పూర్తయిన ఉచిత బూట్ల పంపిణీ



**నవాబుపేట్ మేజర్న్యూస్:** జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి విద్యార్థులకు ఉచిత బూట్ల పంపిణీ కార్యక్రమం మండలంలోని అన్ని పాఠశాలలకు నిన్నటితో పూర్తయింది.నిన్న శనివారం రుక్కంపల్లి, సీతమ్మ తండా,తూక్య తండా, లోకిరేవు, లింగంపల్లి, రేకుల చౌడపూర్, గుప్పెడిగుచేతండ, కిషన్ గూడా, కాకర్జాల తండా, కాకర్జాల, రంగం పల్లి, చౌడూర్ మెట్టుగడ్డ తండా, దేపల్లి, బట్టోని పల్లితండా, ఎర్రబడక తండా, జంగమయ్యపల్లి, అమ్మాపూర్, కోళ్లగుట్ట తండా, ధర్పల్లి, గురుకుంట, పల్లె గడ్డ, గ్రామాలలో మాజీ డిసిసి అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డి స్వయంగా విద్యార్థులకు అందించారు. ఆయన మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం విద్యార్థులకు ఉచిత బూట్లు,ఉచిత వాటర్ బాటిల్స్,ఉచిత బ్యాగ్స్ తో పాటు,మండలంలో పదవ తరగతిలో ఫస్ట్ ర్యాంకు వారికి 30,000 రెండో ర్యాంకు వారికి 15,000మూడో ర్యాంక్ వారికి 10,000లు నగదు బహుమతి అందిస్తామని, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, విద్యార్థులు చక్కగా చదువుకొని గొప్ప స్థాయికి ఎదగాలని కోరారు,ఈ కార్యక్రమంలో మండల మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నీరటీ రామచంద్రయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేపల్లి వెంకటేష్ గౌడ్,మాజీ జిల్లా యువత అధ్యక్షులు వాసు యాదవ్,మండల యువత అధ్యక్షులు నీలకంఠ,నాయకులు కొండల్, కొల్లూరుఖాజా, నీల్యానాయక్,కొల్లి నర్సింలు,శిర్ప సత్యం,వెంకటయ్య యాదవ్,గురుకుంట రవీందర్ రెడ్డి,రమేష్ గౌడ్,అంజన్ యాదవ్,శ్రీనివాస్ యాదవ్, సంతోష్ నాయక్, కిషన్ గూడా గోపాల్ యాదవ్,అమరేశ్వర్,శంకర్ నాయక్,ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్య,ఉపాధి,వ్యాపార రంగాలలో సాఫ్ట్ స్కిల్స్ ముఖ్యపాత్ర వహిస్తాయి - వీసీ ఆచారి శ్రీనివాస్



**మహబూబ్నగర్ పియుమేజర్న్యూస్:** పాలమూరుయూనివర్సిటీలో ఫార్మసి కాలేజ్ ఆడిటోరియంలొ శనివారం ఎంసీఏ ,ఎంబీఏ విభాగాలు సంయుక్తంగా సాఫ్ట్ స్కిల్స్ మరియు ఉద్యోగ అవకాశాలపై రెండు రోజుల కార్యశాల ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి ఉపకులపతి ఆచార్య శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై, విద్యా ఉపాధి వ్యాపార రంగాలలో అభివృద్ధి చెందాలంటే సాఫ్ట్ స్కిల్స్ పై పట్టు సాధించాలని, ప్రస్తుతం ప్రతి రంగంలో విజయం సాధించాలంటే, కేవలం సాంకేతిక నైపుణ్యాలు మాత్రమే కాదు, మంచి సాఫ్ట్ స్కిల్స్ ఉండాలని,సాఫ్ట్ స్కిల్స్ ను ప్రశ్నలు అడగడం మరియు ఫీడ్బ్యాక్ తీసుకోవడం ద్వారా,.విద్య, శిక్షణ కార్యక్రమాలు మరియు వర్క్షాప్‌లు నిర్వహించడం వల్ల సాఫ్ట్ స్కిల్స్ ను మెరుగుపర్చడం, ఉద్యోగులు తమ పనిలో పెరుగుదల, ఎక్కువ విజయాలు సాధించడం మరియు మొత్తం సంస్థా పరిణామానికి దోహదం చేస్తాయని అన్నారు. మ్యాజిక్ రెడ్బస్ తాఫిక్ అహ్మద్ భారీ కార్పోరేట్ సంస్థలకు అవసరమైన స్కిల్స్ ని ఏ విధంగా పెంపొందించుకోవాలో, రెస్యూమ్ ని ఎలా తయారు చేయాలో వివరించారు.

# ఎంవీఎస్ కళాశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం




**మహబూబ్ నగర్ పీయూ మేజర్ న్యూస్ :** జాతీయ గణిత దినోత్సవమును పురస్కరించుకొని శ్రీ నివాస రామానుజన్ 137 వ జయంతిని శనివారం ఎంవీఎస్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గణితశాఖ విభాగ ఆద్వర్వంలో ఎల్ ప్రవీణ్ కుమార్ గణిత విశిష్టత ను వివరించారు.విద్యార్థులకు క్విజ్, ఉపన్యాస, రంగోలి పోటీల నూ నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు.పి.జి. (గణితం) ఎంట్రెన్స్ పరీక్షలో 2024 లో ఉస్మానియా యూనివర్సిటీ లో సీట్లు పొందిన విద్యార్థులకు నగదు పురస్కారం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డా పద్మావతి మాట్లాడుతూ ,రామానుజన్ జీవిత చరిత్ర గురించి వివరించారు . కళాశాల వై స్ ప్రిన్సిపాల్ డా:కృష్ణ మూర్తి గణితశాస్త్ర ప్రాముఖ్యతను, వివరించారు.అకాడమిక్ కోఆర్డినెటర్ డా బి రవిందర్ రావు మాట్లాడుతూ,నిత్య జీవితంలో గణితం లేకుండా ఏదీ లేదు అని, గణింతం యూనివర్సల్ లాంగ్వేజ్ అని చెప్పారు. న్యాక్ కోఆర్డినేటర్ డా జి.సత్యనారా యణ గౌడ్ గణిత విద్యార్థులు అంటే క్రమశిక్షణ . క్రమశిక్షణ అంటేనే గణిత విద్యార్థులు అని తెలిపాడు. గణిత శాస్త్ర విభాగ అధిపతి డా జె.నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ ,శ్రీనివాస రామానుజన్ గణితానికి చేసిన సేవలను కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఇంతియాజ్, రాఘవేంద్ర మురళికాంత్ , మాధవిలత, అక్తర్. నవత పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న గణిత ప్రదర్శనలు



**చిన్నచింతకుంట, మేజర్న్యూస్:** గణితపితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని శనివారం మండలంలోని ప్రభుత్వ జడ్పీ ఉన్నత పాఠశాలలలో జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు.ఆయా జడ్పీ పాఠశాలలో గణితమేల లో భాగంగా విద్యార్థులచే గణిత ప్రదర్శనలను నిర్వహించారు.మండలంలోని లాల్ కోట జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు చేసిన గణిత ప్రదర్శనలను ఎంతగానో ఆకట్టుకున్నాయి.విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఈ ప్రదర్శనలు ఎంతో దోహదపడతాయని మండల విద్యాధికారి జిహెచ్ఎం మురళీకృష్ణ తెలిపారు. విద్యార్థులు వ్యాసరచన, డ్రాయింగ్, ఉపన్యాస పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు.విద్యార్థులు క్లైనోమీటర్ ,భాగహార యంత్రం, కోణాలలో రకాలు వర్కింగ్ మోడల్, పూరక మరియు సంపూర్వక రకాల వర్కింగ్ మోడల్, బార్ రేఖ వర్కింగ్ మోడల్, జ్యామితీయ ఆకారాలు, గోడ గడియారం వర్కింగ్ మోడల్, క. సా.గు వర్కింగ్ మోడల్ గణిత ప్రదర్శనలను నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగిందని ఎంఈఓ తెలిపారు. పాల్గొన్న విద్యార్థులకు కన్సలైంట్ బహుమతులను అందించామని ఆయన తెలిపారు .విజయవంతంగా గణిత ప్రదర్శనలను నిర్వహించిన గణిత ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గంగయ్య, సామన, జయలక్ష్మి తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# మా పిల్లలకు చదువులు చెప్పించండీ

## - కస్తూర్బా పాఠశాల ముందు తల్లిదండ్రుల ఆందోళన



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. వారికి విద్యార్థి సంఘాలు మద్దతు తెలిపాయి. గత పది రోజుల నుంచి తమ సమస్యను పరిష్కరించి తమను రెగ్యులరేషన్ చేయాలని చెప్పి సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు సమ్మెలో ఉండడంతో. కస్తూర్బా గాంధీ బాలికల, కళాశాల పాఠశాలలో గత పది రోజులుగా విద్యార్థులకు క్లాసులు జరగకపోవడంతో విద్యార్థులు నష్టపోతున్న పరిస్థితి ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పది రోజులలో రాష్ట్ర ప్రభుత్వం జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించిన పరిస్థితి లేదనేది స్పష్టంగా అర్థం అయితున్నదన్నారు. ఈరోజు 3వ శనివారం కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు అంతా హాస్టల్ దగ్గరకు తమ పిల్లలను కలుసుకోవడానికి వచ్చారు. ఉదయం 10:30 నుంచి పేరెంట్స్ అంతా అక్కడనే వెయిట్ చేసినా వాళ్ల పిల్లలతో మాట్లాడడానికి విద్యార్థులను బయటికి వదలకపోవడంతో తల్లిదండ్రులంతా కోపంతో మా పిల్లల్ని మమ్మల్ని కలవనివ్వరా మాట్లాడ నివ్వరా అని, హాస్టల్ ముందు యాదగిరి మెయిన్ రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ఈ రాస్తారోకోకు విద్యార్థి సంఘా లు మద్దతు తెలపడం జరి గింది. దాదాపు గంటసేపు రాస్తారోకో నిర్వహించిన విద్యాశాఖకు సంబంధించిన అధికారులు ఎవరూ రాకపోవడంతో. అలాగే కూర్చుంటామని మొండికేసి కూర్చున్న విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థి సంఘులు. దీంతో రంగ ప్రవేశం చేసిన పోలీసులు. విద్యార్థుల్ని కలవాలంటే పర్మిషన్లు కావాలి అనుమతి తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులతో దురుసుగా ప్రవర్తించడం జరిగింది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు కోపంతో వారు మమ్మల్ని రమ్మనలేదు స్వచ్ఛందంగా మేమే వచ్చి కూర్చున్న మా పిల్లల్ని కలవడానికి మాకు పర్మిషన్లు కావాలని పోలీసులని నిలదీశారు. దీనితో పోలీసులు చేసేది ఏమీ లేక విద్యాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని చెప్పడంతో రాస్తారోకు విరమించారు. ఇప్పటికే టెన్త్ క్లాస్ ఎగ్జామ్ షెడ్యూల్ కూడా వచ్చి ఉన్నది. విద్యార్థులకు క్లాసులు జరగకపోవడంతో తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉన్నది. తక్షణమే సర్వశిక్షన్ అభియాన్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించి , విద్యార్థులకు క్లాసులు బోధించే రకంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారులు చర్యలు తీసుకోవాలని పిడి ఎస్ యుజిల్లా అధ్యక్షులు ఎస్.సాయికుమార్ ,ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి నరహరి అన్నారు. పిడి ఎస్ యుజిల్లా ఉపాధ్యక్షులు గౌస్ , జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ ,నాయకులు సురేష్ , నాయకులు పవన్ , పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల పరిశీలన.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో టి ఎఫ్ ఐ డి సి నిధులతో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను శనివారం మునిసిపల్ చైర్మన్ సత్యం పరిశీలించారు. పనులు నాణ్యతగా త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారునికి సూచించారు, ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి, నాయకులు తహర్ అలీ, మాజీబ్, శాకిల్, కాలనీ వాసులు విశ్వనాదం, రామస్వామి, సోమనాదం, బుచ్చయ్య, శివ, వేణు, సింహాయ్య, యాహియా ఖాన్, తదితరులు ఉన్నారు.

## పనులు నాణ్యతగా చేయాలి.

## మాజీ సర్పంచు బృంగి ఆనంద్ కుమార్.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మున్సిపాలిటీలోని వివిధ వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యతాయుతంగా చేయాలని మాజీ సర్పంచు బృంగి ఆనంద్ కుమార్ తెలిపారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో 7,13,18 వార్డులలో జరుగుతున్న సిసి రోడ్లు, డ్రైనేజీ పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు, ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్లు గోరటి శ్రీనివాసులు, ఎజాస్, శ్రీధర్ రెడ్డి, నాయకులు కేశవులు, సుధాకర్, శేఖర్, దున్న సురేష్, వినోద్, దస్తీ ఇదన్న, నవీన్, సుబ్బు, శామీమ్, శివ, మహిళలు తదితరులు ఉన్నారు.

## సత్య భాస్కర్ రెడ్డి కి ఘన సన్మానం.



**మహబూబ్ నగర్ స్పోర్ట్స్ మేజర్ న్యూస్:** ఎంవీఎస్ కళాశాల వ్యాయామ ఉపాధ్యాయుడు విధులు నిర్వహిస్తున్న సత్య డా. సత్యభాస్కర్ రెడ్డికి ప్రొఫెసర్ పదవి సాధించడం సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయుల బృందం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వ్యాయామ ఉపాధ్యాయ విభాగంలో ఈ పదవి రావడం చాలా సంతోషమైన విషయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలమూరు విశ్వవిద్యాలయ వ్యాయామ ఉపాధ్యాయుడు డాక్టర్ వై శ్రీనివాస్లు, వెంకటేష్, మౌలానా, కథలప్ప తదితరులు పాల్గొని ఆయనను అభినందించారు.

## యువత వ్యాపార రంగంలో రాణించాలి

## మాజీ ఎంపీపీ నర్సింలు, మాజీ సర్పంచ్ బచ్చిరెడ్డి



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** యువత వ్యాపార రంగంలో రాణిస్తూ ఆర్థికాభివృద్ధి సాధించాలని మాజీ ఎంపీపీ అన్నగళ్ళ నర్సింలు, రాజాపూర్ మాజీ సర్పంచ్ కప్పెరి బచ్చిరెడ్డి సూచించారు. శనివారం రాజాపూర్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఏ-1 చికెన్ అండ్ మటన్ సెంటర్ ను వారు ప్రారంభించారు. యువత వ్యాపార రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా సరసమైన ధరలతో వినియోగదారులను ఆకర్షించే విధంగా ప్రణాళికలు రూపొందించుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కావలి రామకృష్ణ, నాయకులు వనపర్తి సత్తయ్య, మీర్జా అల్తాఫ్ బేగ్, శ్యాంసుందర్ రెడ్డి, పొలమోని లింగం, చికెన్ సెంటర్ యజమాని రాఘవేందర్, మహేష్ జర్నలిస్టు తదితరులు ఉన్నారు.

## మోడీ, అమిత్‌షాలు తమ పదవులకు రాజీనామా చేయాలి

## అంబేద్కర్ యువజన సంఘం డిమాండ్

**చిన్నచింతకుంట మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బిఆర్. అంబేద్కర్ పేరును కాకుండా దేవుని స్మరించుకుంటే మీరు జన్మలో స్వర్గం లభిస్తుందని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తప్పుడు వాక్యాలు చేయడని నెల్లికోండి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం గ్రామ ప్రధాన కార్యదర్శి కే.గణేష్ తీవ్రంగా ఖండించారు. వారు మాట్లాడుతూ కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అంబేద్కర్ పాట్ల చేసిన వాక్యాలను ప్రజలు ప్రజాస్వామిక వాదులు మేధావులు అంబేద్కర్ ఐడాలజీ కల్గినవారు ఈ వాక్యాలను వ్యతిరేకిస్తూ నిరసించాలని అయన కోరారు. బీజేపీ ఆర్ఎస్ఎస్ మతోన్మాదులు కులాల మధ్య మతాల మధ్య కొట్లాటలు పెట్టిస్తున్నారు. అంబేద్కర్ మీద వీరికి ఏమాత్రం ప్రేమ అభిమానం ఉంటే ఢిల్లీ పార్లమెంటులో మన దేశానికి కులాలకు మతాలకు అతీతంగా భారత రాజ్యాంగని అంధిచిన డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విగ్రహాని పెట్టాలని డిమాండ్ చేస్తూ ఏమాత్రం లౌకిక విలువల మీద నమ్మకం ఉంటే వారి పదవులకు నరేంద్రమోడీ, అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలనీ డిమాండ్ చేస్తున్నామన్నారు.

# ప్రతి చిన్నారికి వాక్సినేషన్ తప్పనిసరిగా అందించాలి

**- జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. స్వరాజ్య లక్ష్మీ**



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ప్రతి గ్రామంలో ని చిన్నారికి వాక్సినేషన్ తప్పనిసరిగా అందించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. స్వరాజ్య లక్ష్మి తెలిపారు. జిల్లాలనివివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి వాక్సినేషన్ రికార్డులు, ఆరోగ్య సేవల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. స్వరాజ్య లక్ష్మి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాదారణ ప్రసవాలు పెంచాలని, ప్రతి గర్భిణికి ప్రసవ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఆశా కార్యకర్తలు తమ పరిధిలోనీ వ్యాక్సిన్ డ్యూ లిస్ట్ లో ఉన్న ప్రతి ఒక్క చిన్నారిని వాక్సిన్ సెంటర్ కు తీసుకొచ్చి వాక్సిన్ వేయించాలని సూచించారు. వాక్సిన్ వేయించిన చిన్నారులందరి వివరాలను ఎప్పటికప్పుడు యూ విన్ ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని అన్నారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని వైద్య సేవలు అందించడంలో ఏ విధమైన నిర్లక్ష్యం వహించిన శాఖ పరమైన చర్యలు తప్పవని సూచించారు. విధులకు లేటుగా వచ్చినా పెద్దూరు, బొప్పల్లి వైద్యులకు సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బొప్పల్లీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారి సకలంలో విధులకు హాజరు కాకపోవడంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు స్వయంగా తానే వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.రవి కుమార్ నాయక్, డి.పి. ఓ. రేణయ్య, అంబటిపల్లి, లింగాల వైద్య అధికారులు,డి.వి.ఎల్.ఎమ్. కుమార్, ఫార్మసీస్ట్ శ్రీనివాసులు, ఏ .పి. ఓ. రాజేష్, పర్యవేక్షణా అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మ్యాథ్స్ లేకుంటే మనుగడే లేదు..

**- విద్యార్థులు గణితం పై పట్టు సాధించాలి.**

**- డీఈవో ఎ. రమేష్ కుమార్.**



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** గణితం ఏ రంగంలోనైనా దూసుకు పోగల సబ్జెక్ట్ అని, భవిష్యత్తులో పోటీ పరీక్షల్లో అత్యంత కీలకమైన పాత్ర మ్యాథమెటిక్స్‌దని, అందుకు పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు మ్యాథమెటిక్స్‌ను రోజువారి సమస్యల రూపంలో చూస్తేనే సులభంగా గణితం అర్థమవుతుందని, గణిత ఉపాధ్యాయులు ఆ విధంగా కృషి చేయాలని నాగర్ కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ, రమేష్ కుమార్ అన్నారు. శనివారం సాయంత్రం కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాలా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన గణిత, సైన్స్ లాబ్ లను డీఈఓ రమేష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ దాతల సహకారంతో ఏర్పాటు చేసిన గణిత, సైన్స్ ల్యాబ్ లను విద్యార్థులకు అందుబాటులోకి తేవడంతో పాటు గణిత సబ్జెక్టుల్లో విద్యార్థుల భయాందోళనలను తొలగించేందుకు ల్యాబ్ ఎంతగానో దోహదపడుతుందని, ఏర్పాటుచేసిన దాతలను డిఇఓ అభినందించారు. గణిత సబ్జెక్టు ఉపాధ్యాయులు గణితం సబ్జెక్టుకు సంబంధించిన విషయాలను వివిధ సూక్ష్మ పద్ధతులను ఉపయోగించి బోధన మెలకువలను పాటించాలని, విద్యార్థులకు గణితం సులభంగా అర్థమయ్యే రీతిలో బోధనా పద్ధతులు చేపట్టాలని ఈ సందర్భంగా డిఈఓ ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను డీఈఓ పరిశీలించారు. ప్రతిరోజు గణిత సబ్జెక్టు పై రెండు ప్రశ్నలను ఇస్తూ విద్యార్థుల నుండి జవాబులను రాబట్టాలని, పరీక్షల నాటికి విద్యార్థులను గణితంలో నిష్ణాతులను చేయాలని డిఇఓ గణిత ఉపాధ్యాయుని ఆదేశించారు. పదవ తరగతి పరీక్షల్లో ప్రతి విద్యార్థి పరీక్షలకు హాజరై ఉత్తీర్ణత సాధించేలా చేయాల్సిన పూర్తి బాధ్యత సబ్జెక్టు ఉపాధ్యాయుడు పాఠశాల ప్రధానోపాధ్యాయులపైనే ఉంటుందని డిఇఓ సూచించారు.పదో తరగతి ఫలితాల్లో విద్యార్థులు ఎవరైనా పరీక్షల్లో తప్పితే ఆ సబ్జెక్టు ఉపాధ్యాయుడు పూర్తిస్థాయిలో బాధ్యత వహించాల్సి ఉంటుందని డిఈఓ సూచించారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ దాతలు కోవురి మోహన్ రావు కుటుంబ సభ్యులు, ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, కల్వకుర్తి మండల విద్యాధికారి శంకర్ నాయక్, టెస్ట్ బుక్స్ మేనేజర్ నరసింహ, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# విద్య సహకారాన్ని సద్వినియోగం చేసుకోండి

**- నిరుపేద మెరిట్ విద్యార్థులకు నగదు అందజేత**

**- కరస్పాండెంట్ వి.రాజ మహేందర్ రెడ్డి**



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద మెరిట్ విద్యార్థులకు సిగ్మా మైక్రో సిస్టం మేనేజింగ్ డైరెక్టర్ సి ఎల్ ఆర్ విద్యా సంస్థ సభ్యులు చీమర్ల దామోదర్ రెడ్డి అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని సి ఎల్ ఆర్ సంస్థ కరస్పాండెంట్ వి.రాజ మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని కారువంగ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 8,9,10 వతరగతి మెరిట్ విద్యార్థులకు విద్యార్థులకు 3 నెలలకు సంబంధించిన 54000నగదు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని మెరిట్ విద్యార్థులకు నగదు పురస్కారాలను అందజేసినట్లు వారు తెలిపారు.ఈ మెరిట్ పారితోషకాన్ని దాత సి దామోదర్ రెడ్డి గత 8 సంవత్సరాలుగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని నిరుపేద కుటుంబాలకు చెందిన మెరిట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందించడం గొప్ప విషయమని అన్నారు. విద్య సహాయ దాతలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు భవిష్యత్తులో ఎదిగి నిరుపేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట్ చల్మారెడ్డి, ఉపాధ్యాయులు మురళీధర్ రెడ్డి శ్రీకాంత్ , శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## 28 నుండి టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర 6 వ మహాసభలు

**- మండల అధ్యక్షులు హేమంత్ కుమార్**



**పాలమూరు మేజర్ న్యూస్:** ఈనెల 28 నుండి టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆరవ విద్య వైజ్ఞానిక మహాసభలు జరుగుతున్నాయని టీ ఎస్ యూ టి ఎఫ్ మహబూబ్ నగర్ మండల అధ్యక్షులు ఎస్ హేమంత్ కుమార్ అన్నారు. నల్లగొండలో జరగనున్న మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం మహబూబ్ నగర్ పట్టణంలోని బోయపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.కవిత ఇతర ఉపాధ్యాయులతో కలిసి గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హేమంత్ కుమార్ మాట్లాడుతూ మూడు రోజులపాటు జరగనున్న విద్య,వైజ్ఞానిక మహాసభల్లో ఉపాధ్యాయుల సమస్యలు, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ, ప్రభుత్వ విద్యారంగంపై మేధావులతో లోతైన చర్చ జరుపబోతున్నామన్నారు. ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి , ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి తో పాటు తమ సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే జంగయ్య, చావ రవి, ప్రొఫెసర్ కె. నాగేశ్వర్, ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు డాక్టర్ కే శ్రీనివాస్, కుమారి అయిషీ గోష్ లు సదస్సులో పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ ఆధ్వర్యంలో సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఎస్.హేమంత్ కుమార్,పాఠశాల ఉపాధ్యాయులు పురుషోత్తం, రమాదేవి శ్రీలత, దమాయంతి బాయి, పద్మజ ,యాదయ్య,సవిత పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వే త్వరగా పూర్తి చేయాలి
### మండల తహసిల్దార్ ఎల్లన్న



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వేను మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో ని అధికారులు వేగవంతంగా పూర్తి చేయాలని మండల తహసిల్దార్ ఎల్లన్న సూచించారు.శనివారం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే తీరును పరిశీలించారు . ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్న వారిని ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో నమోదు చేయాలని, ఈ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలన్నారు.అర్హులైన ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందన్నారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్, బిల్ కలెక్టర్ జి, ప్రసన్న కుమార్ ,ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు ఎస్ వెంకటేష్, శేఖర్, ఎండి గౌస్, స్వప్న, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానం తోనే మానసిక ఒత్తిళ్లు దూరం



**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులచే ధ్యాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ధ్యానం శ్వాస మీద ధ్యాస అని ఇది ఒక దివ్య ఔషధం అని మానసిక ఒత్తిళ్లను నియంత్రించడానికి ధ్యానం ఒక మార్గమని, ప్రతి విద్యార్థి ధ్యానని అలవర్చుకోవాలని ఆయుష్మాన్ భారత్ సాధకులు శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రసన్న రాణి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వారి దైనందిన జీవితంలో ధ్యానాన్ని అలవర్చుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యంతో పాటు ఆందోళన ఒత్తిడిని జయించడానికి ఏకైక మార్గం ధ్యానమే అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు రహీం, పహిమునిస్స, కురుమూర్తి, రాజేష్, నాగలక్ష్మి, రేష్మ, శివకుమార్ పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి తల్లి పిల్లలు దుర్మరణం



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పోమాల్ గ్రామంలో నిన్న శనివారం విషాదఛాయలు అలుముకున్నాయి,వివరాల్లోకెళ్తే పోమాల గ్రామ నివాసి ఆయన కుక్కింద సరోజ బట్టలు ఉతకడానికి గ్రామ పెద్ద చెరువు దగ్గరికి తన ఇద్దరు పిల్లలు కూతురు దివ్య,కుమారుడు అక్షయ్ తో వెళ్ళింది,ప్రమాదవశాత్తు పిల్లలుతోపాటు తల్లి,ముగ్గురు చెరువులో మునిగి చనిపోయారు.

## గుర్తు తెల్లని శవం పై విచారణ చేస్తున్నాం
### - అలంపూర్ సిఐ రవిబాబు



**ఆలంపూర్ మేజర్ న్యూస్ :** ఉండవెల్లి మండల పరిధిలోని జోగులాంబ హాల్టు పరిధిలో ఒక గుర్తుతెలియని శవం కనుక్కోవడం జరిగిందని ఆర్టీసీవం పై విచారణ చేస్తున్నామని అలంపూర్ సీఐ రవిబాబు తెలిపారు. శ్రీ తెలిపిన వివరాల ప్రకారం జోగులాంబ గద్వాల జిల్లాలోని జోగులాంబ రైల్వే స్టేషన్ పరిధిలో ఒక సేవ ఉన్నదని ఆర్టీసీ అని జోగులాంబ గద్వాల డిఎస్పి సత్యనారాయణ ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగిందని ఆర్టీసీ వాణి పూర్తి వివరాలు సేకరించి త్వరలోనే నిందితులను పట్టుకుంటామని అలంపూర్ సీఐ తెలిపారు.

## నేడు ప్రభుత్వ ఆధ్వర్యంలో క్రిస్మస్ విందు

**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో నేడు (ఆదివారం) మధ్యాహ్నం జిల్లా కేంద్రంలోని ఎంబీసీ చర్చి ఆవరణలో క్రిస్మస్ విందు ఏర్పాటు చేసినట్లు డీసీసీ మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ , ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరవుతారని పేర్కొన్నారు. ఈ విందులో నియోజకవర్గంలోని చర్చిల నిర్వాహకులు, క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థుల అవగాహన సదస్సు

- సినీ యాక్టర్, ధర్శక నిర్మాత, ప్రముఖ వక్తిత్వ వికాస నిపుణుడు ప్రదీప్ కుమార్
- హాయ్ హల్లో ... అంతేగా అంతేగా .... ప్రదీప్ 64. అంటూ అందర్నీ అలరించి విధ్యార్థుల మనస్సు ను గెలిచిన ప్రదీప్ కుమార్
- మన లైఫ్ చూసే వారికి సస్పెన్స్ గా ఉండాలి
- జయం ఉంటేనే విజయం సాధిస్తాం
- పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించాలి
- సినీ దర్శక నిర్మాత ప్రదీప్ కుమార్ , జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్





**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రంలో మిడ్జిల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన విద్యార్థుల అవగాహన సదస్సు లో పాల్గొన్న అతిథిలు మాట్లాడుతూ విద్యార్థులు సాధించాలని పట్టుదల ఉంటేనే విజయం సాధిస్తారని సినిమా, దర్శక, నిర్మాత ప్రదీప్ కుమార్, జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాల లు అయ్యవారిపల్లి, వస్పుల, బోయిన్పల్లి, మిడ్జిల్ ప్రభుత్వ , ప్రవేట్ పాఠశాలలో చదువుకుంటున్న 9 ,10 వ తరగతి విద్యార్థులకు విద్య, వైద్యం పైన చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అధ్యక్షులు వెంకటేష్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థిని, విద్యార్థులలో ప్రశ్న ఉండాలని ప్రశ్నిస్తేనే జవాబు వస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు చేయూత. స్వచ్ఛంద సంస్థ ఉచితంగానే విద్యపై అవగాహన కల్పిస్తుందని చాలా సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. ఇష్టపడి చదువుతూనే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ,ఎంతోమంది మేధావులు ప్రభుత్వ పాఠశాలలో చదువుకోనే ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని తెలిపారు. ఎంతోమంది కలలు కంటారని మనిషిలో ప్రతిభ లేనిది నీ కలలు కన్నా వ్యర్థమే అవుతుందని తెలిపారు. మనం చదువుకున్న పాఠశాలకు ఉన్నత శిఖరాలకు చేరుకొని మనమే ముఖ్య అతిథిగా పాఠశాలకు వస్తే ఎంతో ఆనందంగా ఉంటుందని తెలిపారు. పదవ తరగతిలో పాఠశాల మొదటి స్థానం సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను, విద్యార్థుల తల్లిదండ్రులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి , మండల ప్రత్యేక అధికారి వెంకటేష్, తాసిల్దార్ రాజు, ఎంపీడీవో గీతాంజలి, మండల విద్యాధికారి సుధాకర్, మాజీ విద్యాధికారి, మంజుల దేవి, ఎ సై శివ నాగేశ్వర నాయుడు , ఆయా పాఠశాల హెచ్ఎంలు వివిధ రాజకీయ పార్టీ నాయకులు రాజేష్, తిరుపతి, బొర్రా రవి, చేయూత సభ్యులు శివప్రసాద్, రాజేష్ కుమార్ మాదిగ, రాఘవేందర్ రెడ్డి, నమస్తే శ్రీనివాసులు, ఏ యస్ జహాంగీర్ ,అశోక్ ,సభ్యులు, విధ్యార్థుల తల్లి దండ్రులు ,యువకులు ,పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయండి.

- టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు డి. రమేష్



**ఆలంపూర్ మేజర్ న్యూస్ :** అలం పుర్ మండలంలోని స్థానిక ఎం. ఆర్ .సి .కార్యాలయం నందు టీ.ఎస్ .యు.టి.ఎఫ్ .రాష్ట్ర ఆరవ విద్య వైజ్ఞానిక మాహసభ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అలంపూర్ మండల విద్యాధికారి ఆర్. అశోక్ కుమార్ , టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు డి .రమేష్ , మాట్లాడుతూ విద్యా వైజ్ఞానిక మహాసభలు రాష్ట్ర విద్యారంగ అభివృద్ధికి దోహదపడే విధంగా ఉండాలని ,ఈ మహాసభలను విజయవంతం చేయాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సి .రాముడు సీనియర్ నాయకులు మాబు సాబ్, కే సుజ్ఞానం, స్వరాజ్ బాబు, కే రాజకుమార్ వెంకటరాముడు, వెంకటస్వామి, మధు నాయుడు, చిన్న మద్దిలేటి, సాంసంన్, సుందర్ రాజు, రాజశేఖర్, శ్రీనివాసులు, ముస్తాక్ అహ్మద్ ,మునిస్వామి అనిల్ కుమార్, రమణారెడ్డి, పెద్దయ్య నాయుడు అదేవిధంగా మహిళ ఉపాధ్యాయులు ఎం సుజాత, అన్నపూర్ణ, మరియమ్మ, అశ్విని, రాజేశ్వరి తదితర ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగిందని ఆయన తెలిపారు.

## మంచి చదవులు చదువుకొని ఉన్నతమైన స్థానాలకు ఎదగాలి

- మాజీ జడ్పిటీసి మంచిరేవుల సాయి కృష్ణ
- బాలురు ఉన్నత పాఠశాలకు మైక్ సెట్ వితరణ



**బాలానగర్, మేజర్ న్యూస్ :** విద్యార్థులు మంచి చదువులు చదువుకొని ఉన్నతమైన స్థానాలకు ఎదగి తల్లితండ్రులతో పాటు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని భవిష్యత్తు బాగుండాలంటే మంచి చదువులు చదువుకోవాలని అప్పుడే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని మాజీ జెడ్పిటిసి లైన్స్ క్లబ్ ఆఫ్ స్టార్స్ మాజీ అధ్యక్షులు, మంచిరేవుల సాయి కృష్ణ విద్యార్థులకు సూచించారు , శనివారం బాలానగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 25000/-విలువగల మైకును, దానికి సంబంధించిన ఇతర పరికరములను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్ నాయక్ మరియు ఉపాధ్యాయ బృందమునకు అందజేశారు మైక్ సెట్ ను అడగగానే బహుకరించినందుకు మంచిరేవుల సాయి కృష్ణకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు అందరూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉంద్యాల బీటీ రోడ్డును పూర్తి చేయాలి



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** మండల కేంద్రం నుంచి ఉంద్యాల గ్రామానికి వెళ్లి బీటీ రోడ్డు పనులు అసంపూర్తిగా నిలిచాయని వెంటనే మిగతా రోడ్డు పనులను పూర్తి చేయాలని బిజెపి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి నంబిరాజు అసెంబ్లీ కన్వీనర్ కురువ రమేష్ లు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ సీసీ కుంట నుంచి ఉంధ్యాల వరకు 5కిలోమీటర్ల 200 వందల మీటర్ల ఆర్, అండ్, బి, రోడ్డు పై బీటీ వేసేందుకు పి ఎం జి ఎస్ వై, ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం క్రింద మంజూరు అయ్యి మూడు సంవత్సరాలు అయినా కూడా ఇప్పటి వరకు పనులు పూర్తి కాలేదు అన్నారు. ఈ రోడ్డు పనులకు గాను 3 కోట్ల యాభై లక్షలు నిధులు 2021 లో మంజూరై పనులు ప్రారంభమై 2023 వరకు పనులు పూర్తి కాలేదు అన్నారు అగ్రిమెంట్ ఉన్న అధికారుల తోపాటు కాంట్రక్టర్ నిర్లక్ష్యం తో ఇంకా కిలోమీటరు న్నరా రోడ్డు డ్యామేజ్ ప్యాచ్ లు మిగిలి ఉన్నాయన్నారు.ఈ సారి కురుమూర్తి జాతరకు వచ్చే వేలాది మంది భక్తులు చాలా ఇబ్బందులు పడుతూనే వెళ్లారన్నారు. సీసీ కుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్న అధికారులు కాంట్రాక్టర్ పనులు పూర్తి చేయడం లేదని వారు విమర్శించారు. పెండింగ్ లో ఉన్న రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు సోమవారం రోజున మిగిలి ఉన్న రోడ్డు పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో సీ సీ కుంట మండల తహసీల్ దార్ కార్యాలయం ముందు బీజేపీ ఆద్వర్యం లో ధర్నా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు దశరథ్ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ రాము నాయకులు రాములు,నరసింహ,మహేష్, నరేందర్, బాలచంద్రుదు, రుతుకుమార్ గౌడ్, చంద్రుదు,బాల స్వామి .బాలచందర్,చిట్టెన్న,శ్రీను పాల్గొన్నారు.

## గొల్ల వెంకటేష్ కుటుంబానికి ఎల్ఓసి అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనపురం మండలం దుప్పల్లి గ్రామానికి చెందిన గొల్ల వెంకటేష్ యాదవ్ గొల్ల ఉషన్న కు అనారోగ్యం కారణంగా నిమ్స్ లో చేరగా కుటుంబ సభ్యులు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డిని సంప్రదించగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే 2,50,000/- ఎల్ ఓ సి పంపించడం జరిగింది. ఎల్ఓసి కాపీని ని దుప్పల్లి గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా లబ్ధిదారునికి అందించడం జరిగింది.

## కౌకుంట్ల బి ఆర్ ఎస్ మండల అధ్యక్షునికి అభినందనలు తెలియజేసిన సూర్య రిపోర్టర్ రవి యాదవ్



**మదనాపురం మేజర్ న్యూస్ :** కౌకుంట్ల మండలంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన కేబీఆర్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసిన మదనపురం మండలం కోన్నూరు గ్రామానికి చెందిన సూర్య రిపోర్టర్ రవి యాదవ్. ఈ కార్యక్రమంలో జాంగిర్, రవి , గొల్ల వెంకటన్న, తహీర్, నాయిని రాము, తదితలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి మేఘన్న చేయూత.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపురం మండల పరిధిలోని జానంపేట గ్రామం అంబేద్కర్ కాలనీకి చెందిన ఈరపాగ బాలకృష్ణమ్మ అనారోగ్యంతో నిన్న రాత్రి మరణించడం జరిగింది. మరణ విషయం మండల నాయకులు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకుపోగా మరణించిన వారి కుటుంబానికి సానుభూతి ప్రకటించి దుఃఖంలో ఉన్న అట్టి కుటుంబాన్ని ఓదార్చి మేఘన్న చేయూతగా ఆర్థిక సహాయం చేయవలసిందిగా కాంగ్రెస్ నాయకులను ఆదేశించడం జరిగింది. మృతురాలి కుటుంబానికి శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో... జానంపేట గ్రామ కాంగ్రెస్ నాయకులు వెల్టూరి విజయ్ కుమార్ రెడ్డి మరియు సింగిల్విండో డైరెక్టర్ నరసింహా యాదవ్ చేతుల మీదుగా మృతురాలి భర్త ఈరపాగ బీసన్న కి 5000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేసి మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రభుత్వం తరుపున ఆకుటుంబాన్ని ఆదుకుంటామని మండల మరియు గ్రామ నాయకులు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జానంపేట గ్రామ కాంగ్రెస్ నాయకులు వెల్టూరి విజయ్ కుమార్ రెడ్డి , గ్రామ సింగల్విండో డైరెక్ట్ నరసింహ నాయకులు పెద్ద మాసన్న డీలర్ కృష్ణయ్య తదితరులు పాల్గొని మృతదేహానికి నివాళు లర్పించడం జరిగింది.

## ధ్యానం తోనే మానసిక ప్రశాంతత



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ధ్యానం వలన మానసిక ప్రశాంతత మనో బలంతో పాటు జ్ఞాపక శక్తి పెంపొందుతుందని గద్దె ఆంజనేయులు అన్నారు శనివారం అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం సందర్భంగా హార్ట్ ఫుల్ నెస్ ధ్యాన కేంద్రం ఆధ్వర్యంలో కృష్ణ గోకులం పాఠశాల, జిల్లా ఎస్పి కార్యాలయం సభ్యుల కు సత్సంగం నిర్వహించారు అనంతరం ప్రతిఒక్కరు 30నింషాలు ధ్యానం చేయ డం అలవార్చు కోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చేర్మెన్ సుదర్శన్ రెడ్డి కౌన్స్ లర్ శిరీష,పతాంజలి యోగ సమితి జిల్లా అధ్యక్షులు సురేష్ కుమార్ యశ్వంత్ లాండ్గే మల్లు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టి ఎల్ ఎం ప్రదర్శన క్విజ్ పోటీలు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఏదుట్ల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శ్రీనివాస్ రామానుజన్ అయ్యంగార్ జయంతిని పురస్కరించుకొని విద్యార్థులకు టీ ఎల్ఎం ప్రదర్శన రంగవల్లి క్విజ్ పోటీలను నిర్వహించారు ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రామానుజన్ గణితంలో అపారమైన మేధాశక్తి కలిగి ఉండి గొప్ప గణిత సిద్ధాంతం కనుగొన్నాడని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధుసూదన్ రావు నరేంద్ర చారి శ్రీనివాసులు దామోదర్ రెడ్డి దర్శన్ కుమార్ రాజా వర్ధన్ కృష్ణయ్య లతీఫ్ రవి పాల్గొన్నారు.

# మైదానంలో విద్యుత్ లైట్ల ఏర్పాటు...



**కోస్గి మేజర్ న్యూస్:** కోస్గి ప్రభుత్వ పాఠశాల మైదానంలో విద్యుత్ లైట్ల ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలకృష్ణ గౌడ్ అన్నారు.శనివారం పట్టణములోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో స్థానిక కౌన్సిలర్ తుడుం మంజుల శ్రీనివాస్ చొరవతో ప్రత్యేక ట్రాన్స్ఫార్మర్ ను బిగించి విద్యుత్ స్తంబాలను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. పట్టణంలోని వాకర్స్ ఉదయం,సాయంత్రం వాకింగ్ చేయడానికి వీలుగా విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈసందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు వాకింగ్ కు అనువుగా ఉండేందుకు వాకింగ్ ట్రాక్ వేయాలని కోరినట్లు తెలిపారు.అందుకు స్థానిక కౌన్సిలర్ మంజుల శ్రీనివాస్ సానుకూలంగా స్పందించిన ట్లు వారు తెలిపారు. విద్యుత్ లైట్లను ఏర్పాటు చేసిన కౌన్సిలర్ మంజుల శ్రీనివాను పలువురు అభినందించారు.

# జిల్లా మాసభలను విజయవంతం చేయండి..



**కోస్గి మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (టీయుసీఐ అనుబంధం) నారాయణపేట జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎదురింటి నర్సిములు, టీయుసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బి, నర్సింహులు అన్నారు.శనివారం కోస్గి పట్టణంలో జిల్లా మహాసభల పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ లో ఉన్న రెండు నెలల నుండి ఆరు నెలల వరకు వేతనాలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, నారాయణపేట జిల్లాలో 1000 మంది కార్మికులు పనిచేస్తున్నారు అన్నారు, గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు జీతాలు అందక అనేక ఇబ్బందులకు గురవుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కార్మికుల జీతాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జీతాలను వెంటనే చెల్లించకుంటే ఆందోళనకు కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పిఆర్సీ నివేదిక ప్రకారం బేసిక్ వేతనం 19000 రూపాయలు చెల్లించాలని, అప్పటివరకు జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు 15,600 రూపాయలు మిగతా సిబ్బందికి 19,500 రూపాయలు చెల్లించాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల వేతనాల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, ట్రెజరరీల ద్వారా వేతనాలు అందించాలని అన్నారు. పీఎఫ్, ఇఎస్ఐ, సౌకర్యాలు కల్పించాలని, జీవో నెంబర్ 51 సవరించి, మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, పాత కేటగిరిలన్నిటిని యధావిధిగా కొనసాగిస్తూ, ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులలో ఒక్కరికి ఉద్యోగం ఇవ్వాలని అన్నారు. సహజ మరణానికి ఇన్సూరెన్స్ పథకాన్ని ఐదు లక్షలకు పెంచాలన్నారు.వయస్సు మిరిందనే సాకుతో కార్మికులను మార్చితే ఆ కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం కల్పించాలని అన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలు ఇస్తూ, సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని కోరారు. కార్యక్రమంలో ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రాములు, జిల్లా నాయకులు నర్సిములు, చెన్నయ్య, జంగప్ప, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకోట పీపుల్ స్కూల్లో గణిత జ్ఞాన విజ్ఞాన సదస్సు

- ప్రతి ఒక్కరి నిత్య జీవితంలో గణితం కీలకమైంది
- విద్యార్థులకు చదువుతోపాటు వినయం విధేయత మానవతా విలువలు పెంపొందించాలి
- కొత్తకోట పీపుల్ స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణవేణి



**కొత్తకోట మేజర్ న్యూస్ :** బాల్యంలో విద్యార్థుల మేధస్సుకు పదును పెడితే ఎన్నో అద్భుతాలు సృష్టించవచ్చని కొత్తకోట పీపుల్ స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణవేణి అన్నారు. గణిత శాస్త్రంలో అపార మేధస్సు కలిగి భారతదేశపు కీర్తిని ప్రపంచ దేశాలకు చాటిన శ్రీనివాస రామానుజన్ జన్మదినం సందర్భంగా కొత్తకోట పీపుల్ స్కూల్లో విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీసేలా గణిత శాస్త్రంపై పట్టు సాధించే విధంగా శనివారం (మ్యాథోపియా) గణిత విజ్ఞాన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు గణిత శాస్త్ర పరిజ్ఞానం యొక్క పదాల అంకెలు మెలకులతో విద్యార్థుల బోధన సమస్యల సాధన విశ్లేషణతో ఆకర్షితులయ్యారు. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి ప్రిన్సిపల్ కృష్ణవేణి మాట్లాడుతూ ఒక దేశం యొక్క ఆర్థిక అభివృద్ధి ఆదేశ ప్రజల గణిత జ్ఞానంపై ఆధారపడి ఉంటుందని అన్నారు. సకల శాస్త్రాలకు మూలాధారం లాంటిది గణిత శాస్త్రంగా పేర్కొంటూ సమాజ భవిష్యత్తు అంతా విద్యార్థుల చేతుల్లోనే ఉందని చదువుతోపాటు విద్యార్థులకు వినయం, విధేయత, సంస్కారం తదితర సుగుణాల మానవతా విలువలు పెంపొందిస్తాయన్నారు. సమాజంలో ఏ వృత్తికైనా , ఉద్యోగానికైనా పోట్టపోషించేందుకు గణితశాస్త్రం అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. గణితశాస్త్ర సందర్భాన్ని బట్టి విశ్లేషణ చేయగలిగే సామర్థ్యం అంచనా వేయడం సమస్యలు పరిష్కరించేలా విద్యార్థులను పెంపొందించాలన్నారు. ప్రతి ఒక్కరి నిత్య నిజజీవితంలో వివిధ శాస్త్రాల సాంకేతిక అభివృద్ధిలో గణితం కీలకమైనదిగా పేర్కొన్నారు.

# కేంద్ర హెూం మంత్రి రాజీనామా చేయాలి

## - ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మ దహనం.



**అమరచింత, మేజర్ న్యూస్:** పార్లమెంటు సమావేశాలలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవహేళన చేస్తూ కేంద్ర హెూం మంత్రి అమిత్ షా మాట్లాడిన వ్యాఖ్యలపై శనివారం సాయంత్రం 6:30 గంటలకు అమరచింత మున్సిపాలిటీలోని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో అమరచింత పట్టణంలోని కొత్త బస్టాండ్ నుంచి ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాత బస్టాండ్ లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి జిఎస్ గోపి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి లు మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా పార్లమెంటులో అంబేద్కర్ అనేది ఒక ఫ్యాషన్ అయ్యిందంటూ అవహేళన చేస్తూ మాట్లాడడం సరి అయింది కాదని వారు హెచ్చరించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై బిజెపికి ఉన్న వ్యతిరేకత ఏ రూపంలో అర్థమైందని వారు విమర్శించారు. తక్షణమే కేంద్ర హెూమ్ శాఖ మంత్రిగా, పార్లమెంటు సభ్యుల సభ్యత్వానికి తక్షణమే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. మతోన్మాద బిజెపి అసలు రంగు బట్ట బయలు అయిందని పేర్కొన్నారు. క్యాబే క్యాబినెట్ నుండి వెంటనే అమిత్యాన్ని బర్తరఫ్ చేయాలని, దేశ ప్రజలకు అమిత్ షా క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. దేశంలోని ప్రజలందరూ అంబేద్కర్ పట్ల బిజెపి ప్రవర్తిస్తున్న విషపూరిత విధానాలను ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. అజయ్, తెలంగాణ రైతు సంఘం జిల్లా కోశాధికారి బి. వెంకటేష్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. ఈ. శ్యాంసుందర్, నాయకులు బుచ్చన్న, అరుణ్, తిరుపతి, రవి, సేమ్, కాకి శీను తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానం, యోగాతో మానసిక శారీరక ఆరోగ్యం : ఆర్ఎస్సై శివశంకర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే విధులు సక్రమంగా నిర్వహించగలమని ఆర్ ఎస్సై శివశంకర్ అన్నారు. మనస్సు ప్రశాంతత గురించి ధ్యానం యోగా చేస్తూ ఉండాలని అన్నారు.ధ్యానం, యోగ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా నారాయణపేట జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో ఆర్మ్డు రిజర్వ్ పోలీసులకు ధ్యానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఐ శివశంకర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం బిజీ బిజీగా ఉండే అధికారులు, సిబ్బంది నిత్యం ధ్యానం, యోగా సాధనతో తమ ఆరోగ్యం పై పట్టు సాధించవచ్చు అన్నా రు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్మ్డ్ రిజర్వు పోలీసులు, పతాంజలి యోగ సమితి సభ్యులు, తది తరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు మాగనూరు విద్యార్థులు ఎంపిక



**మాగనూరు మేజర్ న్యూస్ :** జిల్లా స్థాయి సీఎం కప్ సైకిలింగ్ పోటీలలో ఈనెల 20న మక్తల్ లో జరిగాయి మాగనూర్ పాఠశాల విద్యార్థులు పి. శ్రావణి 5కిలోమీటర్ల సైకిల్ రేసులోమొదటి స్థానం, దర్శన్ 9వ తరగతి జిల్లా రెండవ స్థానంలో గెలుపొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ట్రైనీ కలెక్టర్ ఘరీమా చేతుల మీదుగా విద్యార్థులకు సన్మానం చేశారు. హైదరాబాదులో ఈ నెలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో వీరిద్దరూ పాల్గొంటారు. వీరి ఎంపిక పట్ల విద్యార్థులను మరియు పాఠశాల పీడీ రాకేష్ ను ప్రధానోపాధ్యాయులు మురళీధర్ రెడ్డి , సైక్లింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి గోపాలం , వెంకట్ రాములు ఉపాధ్యాయుల బృందం అభినందించారు.

## అరుదైన ఘనత సాధించిన ప్రొఫెసర్ సత్య భాస్కర్ రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** వ్యాయామ విద్య లో పట్టణానికి చెందిన సత్య భాస్కర్ రెడ్డి అరుదైన ఘనత సాధించారు. తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి వ్యాయామ విద్యలో మొట్టమొదటి గా ప్రొఫెసర్ పట్టా పొందారు. ఈయన గతంలో నారాయణపేట సూర్యలక్ష్మి డిగ్రీ కళాశాలలో వ్యాయామదర్శకులుగా పనిచేసే పాలమూరు ఎన్ వి ఎస్ డిగ్రీ మరియు పీజీ కళాశాలకు బదిలీపై వెళ్లారు. శనివారము నాడు ఉదయము స్థానిక చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలకు రావడంతో స్నేహితులు, విద్యార్థులు, క్రీడాకారులు మిఠాయిలు తినిపించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ డిపార్ట్మెంట్ నారాయణ గౌడ్, పె టా టీఎస్ జిల్లా అధ్యక్షులు వెంకటప్ప, వ్యాయామదర్శకులు కతలప్ప, మౌలాలి, చక్రవర్తి, నవీన్, తులసి, తదితరులు పాల్గొన్నారు.

## శోభాయానంగా పాలెంలో ధనుర్మాస ప్రత్యేక పూజలు



**బిజినపల్లి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పాలెం గ్రామంలో వెలిసిన శ్రీ అలర్మేల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం నాడు వైభవంగా ధనుర్మాస ప్రత్యేక పూజలు 6వ రోజు శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కురవి రామానుజచార్యులు తెలిపారు.ధనుర్మాసం ప్రారంభమైనప్పటి నుండి గత 6 రోజులుగా దేవాలయంలో ప్రతిరోజు తెల్లవారుజామున 5 గంటలకు స్వామి వారికి సుప్రభాత సేవ,తిరుప్పావై సేవా కాలం,గోదా అమ్మవారికి ప్రత్యేకంగా కుంకుమార్చన పుష్పార్చన,మహా మంగళ హారతి వేదమంత్రోచరణలో మధ్య నిర్వహిస్తున్నారు. శనివారం కావడంతో స్వామివారిని నమ్మించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.భక్తులందరికీ ప్రతిరోజు పాశుర విశిష్టతను తెలుపుతూ భక్తిశ్రద్ధలతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనలని, స్వామి అమ్మవారికి కృపా కటాక్షులకు పాత్రులు కాగలరని కోరారు. అనంతరం తీర్థ ప్రసాదాలు,ప్రత్యేక నైవేద్యాలు వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో అర్చకులు జయంత్ శుక్ల చక్రపాణి అరవిందు ఆలయ సిబ్బంది బాబయ్య,వెంకటేష్,భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీటి రోడ్డు పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

### - 39 కోట్ల రూపాయలతో 15.8 కిలోమీటర్లు మద్దూరు నుండి లింగల్ చేడ్ పెద్ద వాగు వరకు రోడు పనులు



**మద్దూరు మేజర్ న్యూస్ :** మద్దూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు డబుల్ బీటీ రోడ్డు పనులు చక చక కొనసాగుతున్నాయి. మద్దూరు నుండి మహబూబ్నగర్ వెళ్లే బీటీ రోడ్డు రాష్ట్ర ప్రభుత్వం 39 కోట్ల రూపాయలతో 15.8 కిలోమీటర్లు డబుల్ రోడ్డు అనుమతులు మంజూరు చేయడం జరిగింది. సుమారుగా 15.8 కిలోమీటర్లు రోడ్డు పనులు కొనసాగుతున్న తరుణంలో వంకర...టింకరగా మరియు ఎత్తుపల్లాలుగా ఈ రోడ్డు పనులు చేస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపానలు తెలియజేశారు.ప్రజల అభ్యంతరంతో మద్దూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిములు, రమేష్ రెడ్డి, కే తిరుపతి రెడ్డి,మరియు ఆర్అండ్ బీ డిఈ రాములును, పిలిపించి రోడ్డు పనులను పరిశీలించారు .మద్దూరు పట్టణ ప్రజలు, విద్యార్థులు, రెట్కతులు,మహబూబ్నగర్ జిల్లా కేంద్రానికి తరుచుగా, ప్రయాణిస్తూనే, ఉంటారు.అదే విదంగా, గుర్మిట్కల్, యానగుంది, కర్ణాటక ప్రాంతం వారికి కూత వేటు దూరంలో ఉన్న నారాయణపేట జిల్లాకు వెళ్లకుండా, మహబూబ్నగర్ తరచుగా వెళ్తుంటారు,ఈ పనులను శ్రీ లక్ష్మీ కన్స్ట్రక్షన్ కాంట్రాక్టర్ వారు. చేస్తున్నారు, ప్రజల అభ్యంతరంతో మళ్లీ ఈ రోడ్డు పనులు సక్రమంగా చేపట్టాలని ప్రజలు మరియు నాయకులు ఆ,శాఖ అధికారులకు సూచించారు. రోడ్డుపనుల విషయంలో జాప్యం జరిగిన నాణ్యత లేకుండా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్ రెడ్డి,రైతులు, ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాయిలను వేధిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు -షి టీమ్




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని మార్కెట్ లైన్ హైస్కూల్లో శనివారం షి టీమ్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు షీటీం విధుల పైన, గుడ్ టచ్, బాడ్ టచ్, బాల్యవివాహాలు, అపరిచిత వ్యక్తుల నుండి అప్రమత్తంగా ఉండాలని, సెల్ఫోన్ అధిక వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, రోడ్డు భద్రతా నియమాలు, సైబర్ క్రైమ్ పైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా షీ టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య మాట్లాడుతూ... అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మాట్లాడిన లేదా ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేసిన అమ్మాయిలతో ఫోటోలు దిగి మోసం చేసిన లేదా ఎప్పుడో దిగిన ఫోటోలను మార్ఫింగ్ చేసి వేరే వ్యక్తులకు షేర్ చేస్తానని బెదిరించిన బ్లాక్ మెయిల్ చేసిన ఇబ్బందులకు గురి చేసిన వారి వెంటపడిన, వేదించి సతాయించిన వెంటనే షి టీం నెంబర్ 8712670398 కాల్లి చేయాలని మీ పేరు డీటెయిల్స్ వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అలాంటి పనులు చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, ఆకతాయిలు ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే జిల్లా షీ టీం కి ఫిర్యాదు చేయాలని కోరారు. సైబర్ మోసాలకు గురై బాధితులు డబ్బు రూపకంగా నష్టపోయిన యెడల వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కాల్ చేయాలని మరియు ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలు అధికమయ్యాయని ప్రజలు జాగ్రత్తగా ఉంటూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండి ఇరుగుపొరుగు వారికి సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శక్తి పీఠం సేవలు అద్భుతం..!! -జపాన్ భక్తురాలు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జపాన్ కు చెందిన భక్తురాలు సాంఘీక మాధ్యమాల ద్వారా శక్తి పీఠం చేసే కార్యక్రమములను చూసి శక్తి పీఠం అధిష్ఠాత్రి మహాలక్ష్మి అమ్మవారి దర్శనానికై జపాన్ నుండి నారాయణపేట శక్తి పీఠంకు విచ్చేయడం జరిగింది. అమ్మవారి దర్శనం చేసుకున్నాక శక్తి పీఠం ఆవరణలోని అన్నీ దేవాలయాలను, శక్తి పీఠం అన్నపూర్ణేశ్వరి నిత్యాన్నదాన సత్రం, శక్తి పీఠం సురభి గోశాలను మరియు శక్తి పీఠం శారదా కల్యాణ మండపంను దర్శించుకోవడం జరిగింది. శక్తి పీఠం చేస్తున్న వివిధ ధార్మిక, ఆధ్యాత్మిక, సామాజిక సేవ కార్యక్రమములకు తాను ఎంతగానో ఆకార్షితురాలైనానని అభిప్రాయ పడింది. ఈ సందర్భంగా శక్తి పీఠం ట్రస్ట్ సభ్యులను మరియు శక్తి పీఠం అన్నపూర్ణేశ్వరి నిత్యాన్నదాన సత్రం కమిటీ సభ్యులను ఎంతగానో అబిమంచించారు.

## రేపు సాయంత్రం వరకు మంచి నీటి సరఫరా నిలిపివేత

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** నేడు సాయంత్రం నుండి రేపు సాయంత్రం వరకు నీటి సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని మిషన్ భగీరథ గ్రిడ్ డివిజన్ కార్యనిర్వాహక అభియాంత పుట్ట వెంకట్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మరికల్ నుండి నారాయణపేట పోయే దారిలో కొత్త తండా దగ్గర మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ అవుతున్నదునా లీకేజీ అవుతున్న పైపులు తీసి కొత్త పైపులు అమర్చటానికి నీటి సరపరా నిలిపివేయడం జరుగుతుంది. ఇట్టి పని పూర్తి కావడానికి సుమారు 24 గంటలు నీటి సరపరా ఆపివేయడం జరుగుతుంది. దీనివలన మన్యంకొండ నీటి శుద్ధి కేంద్రం నుండి నీటి సరపరా అయ్యే దేవరకద్ర, నారాయణపేట మరియు మక్తల్ ఆసెంబ్లీ నియోజకర్వార్గాలలోని (దేవర్కద్ర, నర్వ, మరికల్, ఊట్కూర్, నారాయణపేట, దామరగిద్ద మండలాలు పూర్తిగా మరియు కౌకుంట్ల, చిన్నచింతకుంట, మక్తల్, దన్వాడ మండలాలు పాక్షికంగా, మక్తల్ మరియు నారాయణపేట మున్సిపాలిటీలు పూర్తిగా మొత్తం 245 గ్రామాలు మరియు 2 మున్సిపాలిటీలు నీటి సరపరా ఉండదు. కావున ప్రజలందరూ సహకరించగలరని కోరారు.

## నేడు ప్రభుత్వం తరపున క్రిస్మస్ ప్రేమ విందు - హాజరుకానున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**పాలమూరు మేజర్ న్యూస్ :** క్రిస్మస్ పండుగ వేడుకలను పురస్కరించుకొని కాంగ్రెస్ ప్రభుత్వం తరపున క్రైస్తవ సోదరులకు స్థానిక ఎంబీసీ చర్చి ఆవరణలో నేడు(ఆదివారం) మధ్యాహ్నం 12 గంటలకు ప్రేమ విందు ఏర్పాటు చేసినట్లు ఎ.టైటస్ రాజేందర్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎంబీసీ చర్చి ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు సర్వమానవాళికి తన ప్రేమను, శాంతి, సందేశాన్ని అనుగ్రహించారని అన్నారు. క్రీస్తు బోధనలు విశ్వశాంతికి సోపానాలు అని అన్నారు. నేడు జరిగే క్రిస్మస్ విందులో స్థానిక శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. ఈ విందులో ఎంబీసీ చర్చి చైర్మన్, పాస్టర్ రేవరెండ్ ఎస్. వరప్రసాద్ ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని తెలిపారు. ఈ ప్రేమ విందులో అన్ని క్రైస్తవ సంఘాలు, క్రైస్తవ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. సమావేశంలో క్రిస్టియన్ మైనార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి శామ్యూల్, ఎంబీసీ చర్చి కార్యదర్శి జే ఐ డేవిడ్, కోశాధికారి స్టీఫెన్, కెఎస్ ఎమ్మాన్యుల్ రాజ్. క్రాంతి, సుజయ్ కుమార్, ప్రేమ్ రాజ్, ఎంపీ ప్రవీణ్, ఎస్ఈ. సామ్యూల్, మోహన్, దాసరి సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని లోకుర్తి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ళ సర్వేను శనివారం కాంగ్రెస్ నాయకులు జోగి రాజు, సాయికిరణ్, గ్రామపంచాయతీ కార్యదర్శి స్వరూప ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇంటింటి సర్వేను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు జోగి రాజు,సాయికిరణ్ మాట్లాడుతూ ,ఎన్నికల సమయంలో ప్రతి పేద ప్రజలకు పక్కా ఇల్లు నిర్మిస్తామని ఇచ్చిన హామీని ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారు అమలు చేస్తున్నారని అన్నారు. కాబట్టి ప్రతి పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ పనిచేస్తుంది అని అన్నారు. ఇది మన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమ ప్రభుత్వం. అని అలాగే మన లోకుర్తీ గ్రామంలో కూడా ఖచ్చితంగా ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుదన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆహారోత్సవం



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో 3వ శనివారం సందర్భంగా ఉపాధ్యాయుల, తల్లిదండ్రులు సమావేశం నిర్వహించారు. శనివారం మండలంలోని ముడుమాల్ జడ్పీ, ప్రాథమిక,కున్సి ప్రాథమిక పాఠశాలలో ఆనంతరం విద్యాశాఖ మేరకు ఆహారోత్సవం కార్యక్రమం నిర్వహించారు. వివిధ రకాల ఆహార పదార్థాల తయారీ, పౌష్టికాహారం, వాటి ఉపయోగాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ శేఖర్,నల్లే శివరాజ్ మాట్లాడుతూ పౌష్ఠికాహారం, నాణ్యమైన ఆకు కూరలతో పాటు వివిధ రకాల పండ్లు తమ పిల్లలకు అందించాలని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లల చదువుపై తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు. విద్యార్థుల సామర్థ్యాలు, క్రమశిక్షణ, పరిశుభ్రత అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని ఉపాధ్యాయులను తల్లిదండ్రులు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వసంతమ్మ, జయమ్మ, ఉపాధ్యాయులు జనార్దన్ రెడ్డి , పద్మలత, అనిత ,అశోక్, భారతి, రవికుమార్ ,అస్మానిషాత్, శ్రీనివాస్, మాధవి, తిమ్మప్ప, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి
## - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య



**మక్తల్ మేజర్ న్యూస్ :** ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య పిలుపునిచ్చారు. శనివారం భారతీయ జనతా పార్టీ అర్బన్ శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశం, బూత్ కమిటీ ఎన్నికల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య హాజరారయ్యారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ ప్రతి బూతులో 12 మంది సభ్యులు ఉండాలని, అందులో ముగ్గురు మహిళ సభ్యులు ఉండే విధంగా చూడాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 24 బూత్ లలో త్వరలో కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించే విధంగా కార్యకర్తలు కష్టపడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కల్లూరు నాగప్ప, దేవరింటి నరసింహారెడ్డి, అర్బన్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, కౌన్సిలర్ కొండయ్య, ప్రధాన కార్యదర్శి నరేందర్, రాజు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా శనేశ్వర స్వామికి తిల,తైలా అభిషేక పూజలు



**బిజినపల్లి మేజర్ న్యూస్:**మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో మార్గశిర మాసం షష్టి, సప్తమి తిథి శనివారం శ్రీసార్ధాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిల తైల అభిషేకాల పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానఅర్చకులు డాక్టర్ గవ్వమఠంవిశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ అదివారం వివిధ జిల్లాలు,వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు, భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేకంగా అష్టోత్తర నామాలతో తిలతైల అభిషేక పూజలు చేశారన్నారు. ఈనెల 28న శని త్రయోదశి ఉన్నదని,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారుఈ మాసములో బ్రహ్మ సూత్రం గల పరమ శివుని దర్శనం చేయడం ఏంతో పుణ్యఫలితమనిఅన్నారు.భక్తుల శనిగ్రహ జన్మరిత్యా గోచార రీత్యా ఉన్న గ్రహదోష పరిహారానికి, శాంతి కొరకు శనేశ్వర స్వామినీ నువ్వులనూనె, జిల్లేడుపూలు,జమ్మి,జిల్లేడు ఆకులతో ఈరోజు స్వామి వారినిపూజించారని అన్నారు.అనంతరం గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మ సూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే సామూహిక రుద్రాభిషేక పూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు.గణపతి, నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు,ఆలయ కమిటీసభ్యులు,రాజేష్ ప్రభాకర్,పుల్లయ్య,ఆలయ ఆర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్,సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నూతన కమిటీ ఎన్నిక





**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల నూతన కమిటీని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యచంద్ర, జిల్లా అధ్యక్షురాలు హైమావతి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీ ఎన్నుకున్నారు. మండల నూతన అధ్యక్షులుగా పరందాములు, ఉపాధ్యక్షులుగా వై. చంద్రశేఖర్, కె.అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా పరంజ్యోతి, సహాయ కార్యదర్శులుగా శ్రీవిద్య, గోలపల్లి కురుమూర్తి లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యచంద్ర, జిల్లా అధ్యక్షురాలు హైమావతి మాట్లాడుతూ డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ గత రెండు దశాబ్దాలుగా కామన్ స్కూల్ విద్యా విధానం కోసం శాస్త్రీయమైన విద్యా విధానం కోసం నిరంతరాయంగా ఉద్యమిస్తోందని అన్నారు. వృత్తి నిబద్ధత, సామాజిక బాధ్యతతో ఒకవైపు ఉపాధ్యాయుల సమస్యలపై, ఉపాధ్యాయ వ్యతిరేక జీవోలపై, ప్రభుత్వ విధానాలపై మాట్లాడుతూనే, అంతే బాధ్యతతో విద్యార్థులకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళుతుందని అన్నారు. అధికారుల నిరంకుశ పోకడలను నిరంతరం ప్రతిఘటిస్తుంది. అందరికీ ఒకే విధానమైన నాణ్యమైన విద్య అందడం డి.టి.ఎఫ్ సామాజిక లక్ష్యాలలో ప్రధానమైనదన్నారు.

## విద్యుత్ షాక్ తో విద్యార్థి మృతి

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** విద్యుత్ షాక్ తో విద్యార్థి మృతి చెందిన సంఘటన శనివారం జిల్లా కేంద్రంలోని రేడియంట్ పాఠశాలలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం పెద్దమారు గ్రామానికి చెందిన శిరీష భాస్కర్ కుమారుడు హరీష్(15) రేడియం పాఠశాలలో హాస్టల్లో ఉండి 9వ తరగతి చదువుకుంటున్నాడు. రోజు మాదిరిగానే ఉదయాన్నే విద్యార్థులతో కలిసి స్నానం చేశాడు. అనంతరం హరీష్ మరో విద్యార్థితో కలిసి హాస్టల్ పక్కనగల వేరుశనగ పంట పొలం వద్దకు వెళ్లారు. పంటకు రక్షణగా పెట్టిన విద్యుత్ వైరాన్ని గమనించకుండా హరీష్ వేరుశనగ పంట కోసం వ్యక్తుల క్రమంలో విద్యుత్ వైర్లు తగిలి అక్కడక్కడ మృతి చెందాడు. అది చూసిన మరో విద్యార్థి వెంటనే పాఠశాల యాజమాన్యం సమాచారం అందించారు. హరీష్ కు సిపిఆర్ చేసిన వెంటనే వైద్యం కోసం జిల్లా ఆసుపత్రికి తరలించారు. హరీష్ ను పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు జిల్లా ప్రభుత్వాసుపత్రికి చేరుకొని పోస్టుమార్టం వద్ద తల కొడుకు మృతదేహాలు చూసి కన్నీరు మున్నీరుగా విలపించారు. విద్యుత్ షాక్ తో విద్యార్థి ప్రతి చెందాడన్న విషయాన్ని తెలుసుకున్న మన విద్యార్థి సంఘం నాయకులు హాస్టల్ ముందు బైఠాయించి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. మృతుడు హరీష్ తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని పోలీసులు తెలిపారు

## అలరించిన ఫుడ్ ఫెస్టివల్



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల మండల పరిధిలోని రామస్వామి గుట్ట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్ అందర్నీ అలరించింది. ప్రధానోపాధ్యాయులు జి.రవి ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఫుడ్ ఫెస్టివల్ ను పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయులు జి రవి మాట్లాడుతూ పౌష్టిక ఆహారం ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చెన్నయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది: రాజేంద్రప్రసాద్



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీ రంగాపూర్ మండల కేంద్రంకు చెందిన బంకుల ఎల్ల స్వామి అనారోగ్యంతో శుక్రవారం రాత్రి స్వర్గస్తులయ్యారు. మరణ విషయం తెలుసుకున్న వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం రాజేంద్రప్రసాద్ యాదవ్ మృతదేహానికి పూలమాలవేసిన నివాళులు అర్పించడం జరిగింది. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి భరోసా ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ టౌన్ అధ్యక్షుడు బి. కుమ్మరి గోవిందు, మండల, వర్కింగ్ ప్రెసిడెంట్ శటమోని రామచంద్రి, రైతు కమిటీ అధ్యక్షుడు పి. రాముడు,పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసులు, పట్టణ వైస్ ప్రసిడెంట్ రామరాజు, మాజీ వార్డ్ మెంబర్ మద్దిలేటి,మండల కాంగ్రెస్ పార్టీ బొక్కలయ్య, మండల సోషల్ మీడియా సొప్పరి రమేష్,రవి,నాగరాజు, చింతకుంట రాముడు, సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాలను పొడగించాలి
## - సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** అసెంబ్లీ సమావేశాలు పొడిగించి రైతు భరోసా రుణమాఫీ పై చర్చించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు డిమాండ్ చేశారు. శనివారం కల్వకుర్తి ఏరియా కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు, ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రెండు కిస్తుల రైతు భరోసాను ఇవ్వలేదని పెంచుతామని హామీ ఇచ్చిన 7500 ఎకరానికి వెయ్యాలని డిమాండ్ చేశారు, అసెంబ్లీలో రాజకీయ విమర్శలు తప్ప ప్రజలకు ఉపయోగపడే ఏ సమస్యపై ఇప్పటివరకు చర్చించకపోవడం దుర్మార్గమని అన్నారు, రుణమాఫీ రెండు లక్షల వరకు అందరికీ చేస్తామని హామీ ఇచ్చి పూర్తిస్థాయిలో నేటికీ అమలు చేయలేకపోయిందని అన్నారు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కూడా రాజకీయాలకతీతంగా పేదవాడికి అందించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు, ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో సంవత్సరమైనా అమలు చేయకపోవడం ఆశాస్పదంగా ఉన్నదని అన్నారు ప్రజా సమస్యలపై పాలకవర్గం చిత్తశుద్ధితో పనిచేయడం లేదని విమర్శించారు, ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి ఆంజనేయులు, దేశ్యా నాయక్, సి ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు మల్లయ్య, పరశురాములు, మల్లేష్, శంకర్ నాయక్, బాలస్వామి, బాల్ రెడ్డి, కిషోర్, తదితరులు ఉన్నారు.

## నాగరాలలో పకడ్బందీగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాగరాల గ్రామంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి యాదగిరి ఆద్వర్యంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను మండల యువజన కాంగ్రెస్ నాయకులు కేశపాగ చందు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మండల యువజన కాంగ్రెస్ నాయకులు కేశపాగ చందు మాట్లాడుతూ లబ్ధిదారులు ఎవరు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు.డిసెంబర్ 31 వరకు సర్వే కొనసాగుతుందని అనంతరం ఎమ్మెల్యే మేఘరెడ్డి సహకారంతో గ్రామంలో అర్హత ఉన్న లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని వారు తెలియజేశారు.

## క్రీడల ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు



**కోస్గి మేజర్ న్యూస్:** నేటి నుండి ప్రారంభం కానున్న జాతీయ అండర్ 19 వాలీబాల్ పోటీల ఏర్పాట్లను మండల తహసీల్దార్ శ్రీనివాసులు,ఎంపీడీఓ శ్రీధర్ లు పర్యవేక్షించారు.శనివారం పట్టణములో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు మైదానంలో కొనసాగే జాతీయ వాలీబాల్ పోటీల ఏర్పాట్లను పరిశీలించారు. దేశ వ్యాప్తంగా 32రాష్ట్ర స్థాయి జట్లు కోస్గి పట్టణానికి చేరుకుంటున్నాయి. క్రీడాకారులకు కావాల్సిన వసతి సదుపాయాలను దగ్గరుండి పర్యవేక్షించారు. వేదా,కృష్ణవేణి,శ్రీ చైతన్య, శాంతినికేథన్ పాఠశాలలో క్రీడాకారులకు వసతి సదుపాయాన్ని దగ్గరుండి పరిశీలించారు. ఆదివారం నుండి ప్రారంభం కానున్న జాతీయ వాలీబాల్ పోటీలకు రాష్ట్ర మంత్రులు, అధికారులు,నాయకులు హాజరుకానున్నారని వారు తెలిపారు.

## హెూంమంత్రి అమిత్ షాను బర్తరప్ చేయాలి
## - తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నిరసన




**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్ :** కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను వెంటనే కేంద్ర క్యాబినెట్ నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఎలక్ట్రానిక్ మీడియా బాధ్యులు మెట్టుకాడి ప్రభాకర్, పసుపుల శ్రీనివాస్, జాతీయ కమిటీ సభ్యులు ఎండి మొయిజ్, జిల్లా నాయకులు జంగం దిలీప్ కుమార్, ఎంఏ అలీం సిద్దీకి, మహనీయుల శోభాయాత్ర ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పాతూరి రమేష్,కాలే నరేందర్, గోకులం వెంకటేష్, జర్నలిస్ట్ మిద్దె బాలరాజు, కాడం రాఘవేందర్, కెమెరామెన్ శివ,జర్నలిస్ట్ రాములు, నర్సింలు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## జనవరి 11వ తేదీ నుంచి టీటీసీ కోర్సులకు పరీక్షలు

### -డిఇఓ రమేష్ కుమార్

**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సులైన డ్రాయింగ్, ఎంబ్రాయిడరీ, టైలరింగ్ లోయర్, హైయర్ పరీక్షలు వచ్చే జనవరి 11వ తేదీ నుంచి జనవరి 17వ తేదీ వరకు జరుగుతాయని, ఈ పరీక్షలు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోనే నిర్వహిస్తారని జిల్లా విద్యాశాఖాధికారి ఎ.రమేష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. టైలరింగ్ మరియు యంబ్రాయిడరింగ్ లోయర్ పరీక్ష తేది. 11.01.2025 రోజున ఉ.10.00 గం. నుండి మ. 01.00 గం. వరకు మరియు మ. 2.00 గం. నుండి సా. 5.00 గం. వరకు నిర్వహిస్తారని తెలిపారు. టైలరింగ్ మరియు యంబ్రాయిడరింగ్ హైయర్ పరీక్ష జనవరి 12వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడును. అలాగే 16వ తేదీన నిర్వహించే పరీక్ష ఉ. 10.00 గం. నుండి మ.01.00 గం. వరకు ఉంటుందని అన్నారు. డ్రాయింగ్ లోయర్, మరియు డ్రాయింగ్ హైయర్ పరీక్ష జనవరి 11వ తేదీ నుంచి జనవరి 17వ తేదీ వరకు ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం12.30 గంటల వరకు మరియు మ. 2.00 గం. నుండి సా.4.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. టిటిసి కోర్సుల పరీక్షలు రాసే అభ్యర్థుల యొక్క హాల్ టికెట్లను www.bse.telangana.gov.in వెబ్సైట్ నుండి పొందగలరని విజ్ఞప్తి చేశారు. హాల్ టికెట్లను %ఙశీషఅశ్రీశ్రీుఽ% చేసుకొను తేదీలను త్వరలో తెలియజేయగలము, మరియు టైలరింగ్ యంబ్రాయిడరింగ్ పరీక్షకు హాజరు అయే అభ్యర్థులు తమ కుట్టు మిషన్ ను వెంట తీసుకొని రావలసినదిగా ఆయన ప్రకటన ద్వారా తెలిపారు.

## అడ్డాకులలో ఆర్‌యంపి క్లినిక్ సీజ్



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల మండల కేంద్రంలో ప్రైవేట్ ఆర్‌యంపి క్లినిక్‌ను తనికి చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖా అధికారి డా॥ క్రిష్ణ ఈ క్లినిక్‌ను సీజ్ చేశారు. అర్హతకు మించి వైద్యం చేస్తున్నారు అని ఆర్‌యంపి డా॥ అన్వర్‌పై పిర్యాదులు రావడంతో పాటు ఈ క్లినిక్‌లో ఇంజక్షన్లు, సెలూన్స్ యాంటిబైటిక్ మందులు అర్హత లేకుండా వైద్యులు ఇస్తున్నారు అని తనిఖిలో బయట పడడంతొ క్లీనిక్‌ను సీజ్ చేశారు. మాస్ మీడియా అధికారిని గంగసాని మంజుల పాల్గోన్నారు.

## బాల్య వివాహాలు ,లైంగిక వేధింపులకు గురికాకూడదు..

### తహశీల్దార్ శైలేంద్ర కుమార్



**అమ్రాబాద్ మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలు ,లైంగిక వేధింపులకు. అక్రమ రవాణా కు గురికాకూడదనీ తహశీల్దార్ శైలేంద్ర కుమార్ అన్నారు. శనివారము అమ్రాబాద్ మండల కేంద్రములోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ సౌజన్యంతో కోనేరు సంస్థ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి అధికారుల సమావేశం లో ప్రిన్సిపల్ మదన్ మోహన్ అధ్యక్షతన సమవేశం లో అమ్రాబాద్ తహసిల్దార్ శైలేంద్ర కుమార్ మాట్లడుతూ. బాల్య వివాహాలు లేని భారతదేశం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ కోరారు.18 సం.లోపు బాలికలకు వివాహాలు చేయరాదని.21సం,, రాల లోపు బాలురకు వివాహాలు చేయరాదని కోరారు. ఎం ఈ ఓ బాలకిషన్ మాట్లడుతూ: బాలలను అక్రమ రవాణా కు . లైగింక వేధింపులు చేసినచో . బాల్య వివాహాలు జరిపినచో వారిపై చర్యలు తీసుకుంటామని కోరారు. డ్రా పౌట్ కాకుండా పిల్లలాపై దృష్టి సారించాలని సూచించారు.సి టీమ్ హెడ్ కానిస్టేబుల్ పద్మ మట్లాడుతూ.పిల్లలు ఎక్కడైనా ఇబ్బందులకు గురి అయిన వెంటనే పోలీస్100 కు. చైల్డ్ లైన్ 1098. కి. లేదా సీటీం వారికి సమాచారం అందజేయాలని కోరారు. లైగింక వేధింపులకు గురి చేస్తే 5-7 సం,, జైలు శిక్ష పడుతుందని తెలిపారు.సైబర్ నేరాల ఉచ్చులో పడకుండా జాగ్రత్త పాటించాలని.ఏలాంటి మెసేజ్ ఓ టి పీ లు వచ్చిన స్పందించ వదని కోరారు. పిల్లలను వేధింపులకు గురిచేస్తే వెంటనే పోలీసు డైల్ 100 కి.చైల్డ్ లైన్ 1098.సి టీమ్ 8712657676 నంబర్ కి తెలియ జేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శైలేంద్ర కుమార్ మండల విద్యాధికారి. బాలకిషన్. పురోహితులు శ్రీకుమార్ శర్మ. సీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ పద్మ.బాలల హక్కుల జిల్లా కన్వీనర్ వెంకటేశ్. కోనేరు సంస్థ కో ఆర్డినేటర్ ఆంజనేయులు. ఏరియా కో ఆర్డినేటర్ ఎం శ్రీనివాస్ యాదవ్. జకీర్ హుస్సేపాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రుల్లో వంద శాతం కాన్పులు జరిగే విధంగా చూడాలి

- సాధారణ ప్రసవాలను పెంచాలి
- ప్రతి చిన్నారికి వ్యాక్సినేషన్ తప్పనిసరిగా అందించాలి
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ స్వరాజ్యలక్ష్మి



**లింగాల, మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రజలను చైతన్య వంతులను చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులోనే వంద శాతం కాన్పులు జరిగేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ స్వరాజ్యలక్ష్మి అన్నారు. శనివారం మండల కేంద్రమైన లింగాలతో పాటు అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఆరోగ్య సేవలు, వ్యాక్సినేషన్, ప్రసవాల రికార్డులను పరిశీలించి వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరిగే విధంగా గర్భిణీలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మహిళలకు ఆధునిక వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం అన్ని వసతులు కల్పించిందన్నాదన్నారు. మాతా శిశు సంరక్షణ కోసం ప్రభుత్వం చేపట్టిన పథకాలను సద్వినియోగ పరచుకోవాలని కోరారు.ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను పెంచాలని సూచించారు. ప్రతి గర్భిణికి ప్రసవ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. మాతృత్వం వరమని గర్భిణీలు వ్యక్తిగతంగా ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ ఆరోగ్య సూత్రాలను పాటించే విధంగా వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు కృషి చేస్తూ అవగాహన కల్పించాలని అన్నారు. గర్భిణీలు జాగ్రత్త వహిస్తే తల్లి బిడ్డలకు మేలు చేకూరుస్తుందని ఆ దిశగా క్షేత్ర స్థాయిలో ప్రజలను చైతన్యవంతులను చేయాలన్నారు.ఆశా కార్యకర్తలు తమ పరిధిలోని వ్యాక్సిన్ డ్యూ లిస్టులో ఉన్న ప్రతి ఒక్క చిన్నారికి వ్యాక్సిన్ సెంటర్ కు తీసుకొని వచ్చి వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. వ్యాక్సిన్ వేయించిన చిన్నారులందరి వివరాలను ఎప్పటికప్పుడు యు విన్ ఆన్లైన్ పోర్టల్లో నమోదు చేయాలన్నారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. వైద్య సేవలు అందించడంలో ఏ విధమైన నిర్లక్ష్యం వహించిన శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.రవి కుమార్ నాయక్, డిప్యూటీ జిమ్ హెచ్ఓ. డాక్టర్ తారాసింగ్, అంబటిపల్లి, లింగాల వైద్య అధికారులు, డివిఎల్,ఏపిఓ రాజేష్, పర్యవేక్షణా అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మా ప్లాట్లో నిర్మాణాలు ఆపండి

- హైకోర్టులో కేసు ఉండగా పట్టించుకోవట్లేదు
- మీడియా సమావేశంలో బాధితుడు శివకుమార్



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్ :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని రోజ్ గార్డెన్ ఫంక్షన్ హాల్ వెనకాల ఉన్న విలువైన తమ ప్లాట్లో వేరే ప్లాట్ల యజమానులు బలవంతంగా నిర్మాణాలు చేపట్టారు అని వెంటనే దీనిని ఆపాలని బాదితులు శివకుమార్ మున్సిపల్ అధికారులను కోరారు. శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. హైకోర్టు లో కేసు ఫైనల్ హియరింగ్ లో ఉండగా ఈ కేసు గురించి పట్టించుకోకుండానే ఆక్రమణదారుడు తమ ప్లాట్లలో అక్రమ ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారని ఆయన ఆరోపించారు. తనకు న్యాయం జరిగేలా మున్సిపల్ కౌన్సిల్‌లో తీర్మాణం చేయిస్తాను అని ఓ నాయకుడు హామీ ఇచ్చి మోసం చేశారు అని విమర్శించారు. వకీల్ నారాయణరావు అనే వ్యక్తి సర్వేనెంబర్ 1087 ,1088 లలో ఉన్న 45 వ ప్లాట్ ఒక ఎకరా 23 గుంటల భూమిని కొనుగోలు చేసారు. నిజాం ప్రభుత్వంలో లోకల్ ఫండ్ ద్వారా మహబూబ్ నగర్ లో బల్దియ (మున్సిపాలిటీ) వారు 1932 సంవత్సరంలో వందలాదిమందికి ఫ్లాట్లు విక్రయించారు. అయితే ఈ సర్వే నెంబర్లో 45వ ప్లాట్ కొనుగోలు చేసిన వకీలు నారాయణరావు 1955లో అకాల మరణం పొందారు. ఆయనకు భార్య రాఘవేంద్ర బాయి కూతురు ఇందిరా బాయ్ సంతానం ఉంది. అయితే రాఘవేంద్ర బాయ్ కూడా చనిపోవడంతో ఇందిరాబాయి ప్రస్తుతం 70 సంవత్సరాల వృద్ధులుగా ఉంది. ఆమె తరపున నారాయణరావు అల్లుడు శివకుమార్ మీడియాతో మాట్లాడుతు ప్లాట్ నెంబర్ 45 లో ఎకర 23 గుంటల భూమిని డి మార్క్ చేసి ప్లాట్ స్వాధీనం చేయాలని ఎన్నోసార్లు మున్సిపాలిటీకి ప్రభుత్వానికి కలెక్టర్ కు అర్జి పెట్టుకున్న లాభం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నలబై ఐదవ ప్లాట్ తో పాటు ఇదే సర్వే నెంబర్లలో 44వ ప్లాటు గులాం రసూల్ కు 39 గుంటల భూమి ఉంది. 46వ నెంబర్ ప్లాట్లో ఎమ్ ఏ సలాంకు 36 గుంటల భూమి ఉంది. 47వ ఫ్లాట్లో డాక్టర్ కరీం అబ్బాస్ కు రెండు ఎకరాల రెండు గుంటల భూమి ఉంది. ఇది ఇలా ఉండగా 45వ ప్లాట్ బాధితురాలైన ఇందిరా బాయ్ కి డి మార్క్ చేసి అక్కడ ఏమైనా కట్టడాలు ఉంటే కూల్చివేయాలని కూడా లోకల్ మ్యాప్ 1918 ఏడి పేరిట ప్లాను ఉంది, ప్రొసీడింగ్లు ఉన్నాయి. తమ ప్లాటు కబ్జాకు గురి కాకుండా తాము న్యాయపోరాటం చేస్తూనే ఉన్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో పలు పిటిషన్లు మున్సిపాలిటీపై కబ్జాదారులపై బాధితురాలు హైకోర్టులో వేశారు. హైకోర్టులో కేసు హియరింగ్ లో ఉండగా అమీనా బేగం, మునావర్ సుల్తానా అనే యజమానులు , తమ ప్లాట్ల లోకి ప్రవేశించి నిర్మాణాలు చేపట్టడం ఏమిటని శివకుమార్ ప్రశ్నించారు. ఇటు 44 అటు 46 ప్లాట్ల యజమానులు మధ్యలో ఉన్న 45వ ప్లాటుకు ఎసరు పెట్టాలని దురాలోచనతో నిర్మాణాలు సాగిస్తున్నారని, దీనిని మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. 44/6 ఫ్లాట్ పత్రాలను చూయించి ఇంటి నిర్మాణ అనుమతులు పొంది ప్రస్తుతం 208 గజాల్లో తమ 45 వ ప్లాట్ లో నిర్మాణాలు చేపట్టారని ఆయన ఆరోపించారు. ఇట్టి విషయమై ఈనెల 16వ తేదీన తాను మున్సిపాలిటీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అందుకు స్పందించిన అధికారులు అమీనా బేగం కు షోకాజ్ నోటీస్ ఇచ్చి నిర్మాణాలు ఆపాలని హెచ్చరించారు. అయినప్పటికిని ఆక్రమణ దారులు తమ ప్లాట్లో శరవేగంగా నిర్మాణాలు చేపట్టారు అని ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి.

### ట్రైని కలెక్టర్ గరీమా నూరుల్లా



**మక్తల్ మేజర్ న్యూస్ :** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని ట్రైని కలెక్టర్ గరీమ నూరుల్లా అన్నారు. నారాయణపేట జిల్లా స్పోర్ట్స్ అథారిటీ, జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 20న బాల బాలికలకు సీఎం కప్పు రోడ్డు స్పీడ్ సైకలింగ్ పోటీలను నిర్వహించారు. అందులో గెలుపొందిన విజేతలకు శనివారం మక్తల్ మున్సిపాలిటీ కార్యాలయంలో ట్రైని కలెక్టర్ గరీమా నూరుల్లా ద్వారా గెలుపొందిన సైకిలింగ్ రైడర్స్ కు మెడల్స్ ను అందజేశారు. అనంతరం ట్రైని కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. స్పోర్ట్స్ కాటాలో రెండు శాతం ఉద్యోగాలు లభిస్తాయి అన్నారు. రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైన సైకలింగ్ రైడర్స్ ఈనెల 27 నుండి 30 వరకు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం లో జరుగు రాష్ట్ర స్థాయి సైకిల్ క్రీడల్లో పాల్గొంటారని గోపాలం తెలిపారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ట్రైని కలెక్టర్ గరీమ నూరుల్లా ను, కమిషనర్ భోగేశ్వరులను ఘనంగా సన్మానించారు. ట్రైని కలెక్టర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి గోపాలం ను, పీడీలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపల్ చంద్రకళ, పీడీలు విష్ణువర్ధన్, ఈశ్వర్, విద్యాసాగర్, రాకేష్, రమేష్ కుమార్, మీనా కుమారి, సౌమ్య, అమ్రేష్ దామోదర్, దీప, నరేష్, వెంకట్ రాములు క్రీడాకారులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య www.suryaa.com లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : ఊట్కూర్, గుండుమాల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757